



www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 31 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 285 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

రాత్రి 8 గంటల నుంచే

## డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు



2లో

## 22న ఇంటింటా శ్రీ రామ జ్యోతి

ఆరోజు దీపావళిలా వేడుకలు చేసుకోండి.. ఆలయ ప్రారంభోత్సవం కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది
ఆహ్వానం అందిన వారే 22న అయోధ్యకు రావాలి.. మరుసటి రోజు నుంచి సర్వదర్శనాలు
ప్రజలకు మోదీ విజ్ఞప్తి.. అయోధ్యలో మహర్షి వాల్మీకి విమానాశ్రయం, హంగులతో రైల్వేస్టేషన్ ప్రారంభం
2 అమృత్ భారత్, 6 వందే భారత్ రైళ్లు కూడా..
రూ.15,700 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అయోధ్య, డిసెంబరు 30: అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవం కోసం యావత్ ప్రపంచం ఎదురు చూస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ మహత్కార్యం జరిగే జనవరి 22న ఇంటింటా ప్రత్యేకంగా 'శ్రీరామ జ్యోతి' దీపాలు వెలిగించి దీపావళి పండుగలా వేడుక జరుపుకోవాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం అయోధ్య పర్యటనలో భాగంగా ప్రధాని అక్కడ నూతనంగా నిర్మించిన మహర్షి వాల్మీకి విమానాశ్రయాన్ని, ఆధునిక హంగులతో పునరుద్ధరించిన అయోధ్యధామ్ రైల్వేస్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం 2 అమృత్ భారత్, 6 వందేభారత్ రైళ్లకు ఆయన జెండా ఊపారు. అలాగే రూ.15,700 కోట్ల విలువైన పలు

మిగతా 2లో..

## 13,000 కోట్ల అప్పు!

పది విడతల్లో తీసుకోవాలని రేవంత్ సర్కారు నిర్ణయం
ఆర్బీఐ నివేదికలో వెల్లడి.. ఇప్పటికే డిసెంబర్‌లో 1,400 కోట్లు



**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్):**
రాబోయే 3 నెలల కాలానికి ఆర్బీఐ నుంచి రూ.13 వేల కోట్ల అప్పు తీసుకోవాలని తెలంగాణ సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు ఆర్బీఐకి ప్రతిపాదనలు పంపింది. 2024 జనవరి-మార్చి త్రైమాసికానికి సంబంధించి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తీసుకోనున్న రుణాల వివరాల నివేదికను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శనివారం విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం 3 నెలల కాలానికి రూ.13 వేల కోట్ల రుణం తీసుకోనున్నది. జనవరి 9న రూ.1,000 కోట్లు, 16న రూ.2,000 కోట్లు, 30న రూ.1,000 కోట్లు మొత్తంగా జనవరిలో రూ.4,000 కోట్లను తీసుకోనున్నది.ఫిబ్రవరిలో మొత్తంగా రూ.3,000 కోట్ల రుణం తీసుకోనుండగా, అందులో 13, 20, 27 తేదీల్లో రూ.1,000 కోట్ల చొప్పున తీసుకోనున్నది. మార్చి నెలకు గానూ 5న రూ.2,000 కోట్లు, 12న రూ.1,000 కోట్లు, 19న రూ.2,000 కోట్లు, 26న రూ.1,000 కోట్లు మొత్తంగా 4 విడతల్లో రూ.6 వేల కోట్లు అప్పు తీసుకోనున్నది. మొత్తంగా 10 విడతల్లో రూ.13 వేల కోట్ల అప్పు చేయనున్నది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, యూటీలు కలిపి వచ్చే త్రైమాసికంలో రూ.4,13,452 కోట్ల రుణాలు తీసుకోనున్నాయి.

**ఇప్పటికే రూ.1,400 కోట్లు**

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఆర్బీఐ నుంచి రూ.1,400 కోట్ల రుణం తీసుకున్నది. కొత్త ప్రభుత్వం డిసెంబర్ 7న ఏర్పడగా, 5 రోజుల అనంతరమే (డిసెంబర్ 12న) ఆర్బీఐ వద్ద రూ.500 కోట్ల అప్పు చేసింది. అనంతరం డిసెంబర్ 19న మరోసారి రూ.900 కోట్లు రుణంగా తీసుకున్నది. మొత్తంగా ఒక్క నెలలో రూ.1,400 కోట్ల అప్పు తీసుకున్నది. తాజాగా వచ్చే త్రైమాసికానికి మరో రూ.13 వేల కోట్ల రుణం తీసుకోవాలని నిర్ణయించడం గమనార్హం.

తెలంగాణలో పదో తరగతి పరీక్షల

## షెడ్యూల్ విడుదల



2లో..

## మెగా డీఎస్సీతో టీచర్ల భర్తీ

## సీఎం రేవంత్



**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్):**
మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల భర్తీకి చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యాశాఖపై సచివాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలోని పంచాయతీల్లో బడి ఉండాలని రేవంత్ స్పష్టం చేశారు. బడిలేని పంచాయతీ తెలంగాణలో ఉండొద్దన్నారు. రాష్ట్రంలో ఎంత చిన్న గ్రామమైన, మారుమూల తండా అయినా తప్పకుండా ఓ ప్రభుత్వ పాఠశాల ఉండాల్సిందేనన్నారు. ఏ ఒక్క బాలుడు, బాలిక చదువుల కోసం ఇతర గ్రామాలు, పట్టణాలకు వెళ్లే పరిస్థితి ఉండొద్దన్నారు. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేసిన అన్ని పాఠశాలలను తెరిపించాలని ఆదేశించారు.ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వ పాఠశాలను నడపాల్సిందేనన్నారు. ఇందు కోసం వెంటనే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల భర్తీకి చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి డీఎస్సీని నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలనిన్నారు. 'మన ఊరు-మన బడి'

మిగతా 2 లో..

వరంగల్‌లో కొవిడ్

## కలకలం..

ఎంజీఎంలో ఆరుగురు
చిన్నారులకు కొవిడ్..!



2లో..

భారీగా సైబర్ క్రైం

## మోసాలు

ఈ ఏడాది 85,030 కేసుల నమోదు
707 కోట్లు కొల్లగొట్టిన సైబర్ నేరగాళ్లు

2లో..

ఆర్టీసీ భూములు

## లీజుకు!



2లో..

## మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వాలి

దక్షిణాది కుంభమేళా సమ్మక్క జాతర
కాంగ్రెస్ హామీలు ఆచరణ సాధ్యం కాదు
మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత



2లో..

ప్రణాళికా బద్ధంగా ముందుచూపుతో

## అడుగులు..!

బిటిపిఎస్ విద్యుత్ ప్లాంటును సందర్శించి పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క



**భద్రాద్రి కొత్తగూడెర్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్):**

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిబద్ధతో ప్రణాళికా బద్ధంగా ముందుచూపుతో అడుగులు వేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. శనివారం హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా మణుగూరు జూనియర్ కళాశాలకు (11.35) కు చేరుకున్న ఆయన బిటిపిఎస్ విద్యుత్ ప్లాంటును సందర్శించి పరిశీలించారు. అనంతరం విద్యుత్ శాఖ

మిగతా 2 లో..

# 22న ఇంటింటా శ్రీ రామ జ్యోతి

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మోదీ ప్రసంగించారు. జనవరి 22న అయోధ్యకు వచ్చి రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి అందరూ ఆసక్తిగా ఉన్నారని, కానీ ఇదిసాధ్యం కాదని మీకూ (ప్రజలకు) తెలుసన్నారు. ఆహ్వానాలు అందినవారు మాత్రమే ఆ రోజు రావాలని, మిగిలినవారు మరుసటి రోజు నుంచి రావాలని చేతులు జోడించి ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. రాముడి దర్శనానికి ఇప్పటికే 550ఏళ్ల పాటు ఎదురుచూశామని, మరికొద్ది రోజుల్లో ప్రతిష్ఠ కార్యక్రమం పూర్తయ్యే వరకూ భక్తులు ఓపిక పట్టాలని కోరారు. భద్రతా కారణాల దృష్ట్యా ఈ వినతి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒకసారి అయోధ్యలో నిర్మించిన నవ్య, భవ్య, దివ్యమైన ఆలయం తెరుచుకున్న తర్వాత శతాబ్దాలపాటు ప్రజలు రాముడిని దర్శించుకోవచ్చని తెలిపారు.

"అయోధ్యలోని ఈ పవిత్ర భూమిపై నుంచి 140కోట్ల మంది దేశ ప్రజలను ప్రార్థిస్తున్నాను. 22న అయోధ్యలో శ్రీరామ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగే సమయంలో మీరు కూడా మీ ఇళ్లల్లో ప్రార్థనలు చేయాలి. ఆ రోజు సాయంత్రం దేశమంతటా శ్రీరామ జ్యోతి వెలిగించి, దీపావళి వేడుకలు జరుపుకోవాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు. "ఒకప్పుడు రామ్‌లల్లా ఈ అయోధ్యలోనే ఒక చిన్న గుడారం కింద నివసించేవారు. ఇప్పుడు ఆయనకు పక్కా ఇంటిని నిర్మించాం. ఆయనతోపాటు దేశంలో 4కోట్ల మందికి పక్కా ఇళ్లు లభించాయి" అని మోదీ తెలిపారు. రామమందిర ప్రారంభోత్సవం కోసం ప్రపం చం మొత్తం ఎదురుచూస్తోందన్నారు. రాముడి దర్శనం కోసం దేశంతోపాటు ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం పెద్దసంఖ్యలో ప్రజలు తరలివస్తారని పేర్కొన్నారు. అయోధ్యను అత్యంత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతిజ్ఞ చేయాలని, అది ఈ నగరవాసుల బాధ్యతన్నారు. జనవరి 14 నుంచి 22 వరకు దేశంలోని అన్ని పుణ్యక్షేత్రాలు, ఆలయాల్లో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టాలని మోదీ కోరారు.

భారీ రోడ్ షో

శనివారం ఉదయం ఆధ్యాత్మిక నగరానికి చేరిన ప్రధాని ఎయిర్‌పోర్టు నుంచి రైల్వేస్టేషన్ వరకు 8 కి.మీమేర నిర్వహించిన భారీ రోడ్‌షోలో పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో ప్రజలు హాజరై పూలవర్షం కురిపిస్తూ ఆయనకు ఘనస్వాగతం పలికారు. వీరిలో అయోధ్య కేసు కక్షిదారు ఇక్బాల్ అన్సారి కూడా ఉండటం విశేషం. జనం 'జై శ్రీరామ్' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. దారి పొడవునా సాంస్కృతిక బృందాల ప్రదర్శనను ప్రధాని వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధానితో సెల్ఫీలు తీసుకునేందుకు యువత పెద్ద ఎత్తున ఆసక్తి చూపారు. పలువురితో సెల్ఫీలు దిగారు. మరికొందరికి ఆటోగ్రాఫ్ ఇచ్చారు. మోదీ వెంట యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తదితరులు ఉన్నారు.

రామయ్యకు 300 టన్నుల సుగంధ బియ్యం

రాముడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఛత్తీసగఢ్ నుంచి 300టన్నుల సుగంధ బియ్యం లోడు అయోధ్యకు బయల్దేరింది. ఈ రాష్ట్రంలోని చాంద్‌ఖురీ గ్రామం రాముడి తల్లి కౌసల్య జన్మస్థలంగా భావిస్తారు. శనివారం రాయ్‌పూర్ వీఐపీ రోడ్డులోని శ్రీరామ మందిరం వద్ద జరిగిన కార్యక్రమంలో సీఎం విష్ణుదేవ్ సాయి బియ్యం లోడుతో కూడిన 11 ట్రక్కులను కాషాయ జెండా ఊపి ప్రారంభించారు. ఛత్తీసగఢ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'సుగంధ బియ్యం సమర్పణ కార్యక్రమం' పేరుతో ఈ బియ్యాన్ని పంపుతున్నట్టు అధికారులు వెల్లడించారు. రాముడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఈ బియ్యాన్ని ప్రసాదంగా వినియోగించాలని సూచించామని తెలిపారు.

జాల్నా-ముంబై వందే భారత్..

అయోధ్య, డిసెంబరు 30 (ఆంధ్రజ్యోతి ప్రత్యేక ప్రతినిధి): జాల్నా-ముంబై మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెసకు ప్రధాని మోదీ పచ్చజెండా ఊపారు. శనివారం అయోధ్యలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని వర్చువల్‌గా ఈ రైలును ప్రారంభించారు. మధ్యాహ్నం 12.12 గంటలకు జాల్నా నుంచి బయలుదేరిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్.. 400 కి.మీ. ప్రయాణించి సాయంత్రం 7 గంటలకు ముంబైలోని ఛత్రపతి శివాజీ టెర్మినస్ స్టేషన్‌కు చేరుకుంది. ఇప్పటి వరకు ప్రధాని మోదీ ప్రారంభించిన వందే భారత్ రైళ్లలో ఇది ఆరోది.

రాముడు హిందువులకే కాదు.. అందరికీ దేవుడు: ఫరూఖ్

శ్రీరాముడు కేవలం హిందువులకే దేవుడు కాదని, ఆయన ప్రపంచంలోని అందరికీ చెందినవాడని నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూఖ్ అబ్దుల్లా అన్నారు. జనవరి 22న అయోధ్యలో జరగనున్న రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లపై ఆయన స్పందించారు. 'అయోధ్యలో రామమందిర నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నాను. శ్రీరాముడు కేవలం హిందువులకే చెందినవాడు కాదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ దేవుడు. గ్రంథాల్లోనూ ఇదే రాసి ఉంది' అని అబ్దుల్లా తెలిపారు. సోదరభావం, ప్రేమ, ఐక్యతతో, ఒకరికొకరు సాయం చేసుకోవాలన్నదే రాముడి సందేశమన్నారు. దేశంలో సోదరభావం సన్నగిల్లుతోందని, దీనిని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని ఫరూక్ వ్యాఖ్యానించారు.

—'ఉజ్వల' లబ్ధిదారు ఇంటికి ప్రధాని

అయోధ్య పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో భేటీ అయ్యారు. ఈ క్రమంలో ఉజ్వల యోజనలో పదో కోటి లబ్ధిదారైన దళిత మహిళ మీరా మాంఝీ ఇంటికి ఆయన స్వయంగా వెళ్లారు. ఇరుకైనదారుల్లో ఉన్న మీరా ఇంటికి నడుచుకుంటూ వెళ్లిన మోదీ ఆమెను ఆప్యాయంగా పలకరించారు. ఉజ్వల యోజన (వంట గ్యాస్) ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానిపై అభిమానంతో మీరా తేనీరు కాచి ఇవ్వగాఆయన ఎంతో ఇష్టంగా సేవించారు. మీరా కుటుంబం బాగోగులను తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఓ బాలుడు రూపొందించిన పెయింటింగ్‌ను ఆసక్తిగా వీక్షించి, దానిపై సంతకం చేసి ప్రోత్సహించారు.

## ప్రణాళికా బద్ధంగా ముందుచూపుతో అడుగులు..!





ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులు పరిశీలిస్తూ వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియచేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే గత ప్రభుత్వం చేసిన అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా శ్వేతపత్రం విడుదుల చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పులు, బకాయిలతో విద్యుత్ రంగం పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయినట్లు చెప్పారు. మనిషి మనుగడకు విద్యుత్ తో విడదీయరాని సంబంధం ఏర్పడిందని, లోతుగా అధ్యయనం చేస్తూ సమస్యలను అధిగమించి సమాజానికి మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగ, పౌర సమాజ లక్ష్యాలను సాధించడానికి నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నామని చెప్పారు. పర్యావరణ సమస్య రాకుండా సూపర్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాల్సి ఉండగా సబ్ క్రిటికల్ సాంకేతికతను వినియోగించడం వల్ల రా మెటీరియల్ ధరలు పెరగడంతో పాటు పర్యావరణ సమస్యలతో భారం పడినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హాయాంలో జరిగిన అంకెలు, సంఖ్యల సమాచారం చాలా ఆందోళన కరంగా ఉన్నట్లు చెప్పారు. మిగులు బడ్జెట్ తో ఏర్పడిన రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని, లెక్కలు చూస్తుంటే చాలా ఆందోళనకరంగా, ఆశ్చర్యంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన జరిగే నాటికి 7259 కోట్లు రూపాయలు మాత్రమే బకాయిలున్నాయని చెప్పారు. కేవలం తొమ్మిదిన్నర సంవత్సరాల్లో విద్యుత్ రంగం 81,516 కోట్లు రూపాయలు అప్పులు చేశారని చెప్పారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని అప్పులు తెచ్చారని చెప్పారు. ప్రభుత్వం ద్వారా పంపిణీ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు 28842 కోట్లు వెరసి మొత్తం 1,10,358 కోట్లు అప్పులున్నట్లు చెప్పారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ ఇచ్చామని చెప్పిన లెక్కలు చూస్తుంటే భవిష్యత్ తరాలను తాకట్టు పెట్టారని చెప్పారు. విద్యుత్ కొనుగోలు కోసం 30406 కోట్లు రూపాయలు వెచ్చించారని, అలాగే సింగరేణికి కట్టాల్సిన విద్యుత్ బకాయిలు 19431 కోట్లు, జెన్కోకు 9743 కోట్లు, మొత్తం విద్యుత్ కొనుగోలు బకాయిలు 59580 ఉన్నట్లు చెప్పారు. పీకల్లోతు అప్పుల్లో ముంచిన రాష్ట్రాన్ని తిరిగి ట్రాక్మద పెట్టాలంటే లోతుగా అధ్యయనం చేస్తూ ఉన్న సమస్యలను అదిగమిస్తూ ముందుకు పోతూ సమాజానికి మంచి భవిష్యత్తు ఇవ్వడం కోసం, వనరులను ప్రజలు అభివృద్ధికి వినియోగంచడానికి మనందరం కల్సి కట్టుగా ప్రణాళికా బద్ధంగా చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అంతకు ముందు విద్యుత్ ప్లాంటు యొక్క నిర్వహణతీరును పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సమావేశంలో విద్యుత్ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలి ముర్తుజా రిజ్వి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి క్రిష్ణభాస్కర్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, వైరా శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్, మాజి శాసనసభ్యులు పోదెం వీరయ్య, సిఈలు పప్పుల రత్నాకర్, బిచ్చయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు జాతీయ హెూదా ఇవ్వాలి

**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్):**
దక్షిణ భారత దేశంలో కుంభమేళాగా పేరుగాంచిన సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హెూదా ఇవ్వాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆమె ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. ములుగు జిల్లాకేంద్రంలోని గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క-సారలమ్మను దర్శించుకొని, పూజలు నిర్వహించారు. అంతకుముందు హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు.తెలంగాణ ఏర్పాటు అనంతరం పదేండ్లుగా మేడారం జాతరకు జాతీయ హెూదా ఇవ్వాలని ప్రధాని మోదీకి పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని గుర్తుచేశారు. ఉమ్మడి పాలనలో నిర్లక్ష్యానికి గురైన మేడారం జాతరకు బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మొదటిసారి జాతరకు రూ.100 కోట్లు కేటాయించామని, ఆ తర్వాత ప్రతీసారి రూ.75 కోట్ల చొప్పున కేటాయిస్తూ వసతులు కల్పించి ఘనంగా జాతర నిర్వహించినట్టు పేర్కొన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా బస్సులు నడిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్, కేసీఆర్ కృషితోనే రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వచ్చిందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పోరాటంతో గిరిజన యూనివర్సిటీ రాష్ట్రానికి రావడం సంతోషకరమని, అందుకోసం కేసీఆర్ ప్రభుత్వం రూ.17 క్లో ఇచ్చి యూనివర్సిటీకి కావలసిన భూములను సమకూర్చిందని, రూ.850 కోట్లతో ఇప్పుడు యూనివర్సిటీ నిర్మాణాన్ని చేపట్టడం గర్వకారణం అన్నారు.

## గణనీయంగా తగ్గిన రోడ్డు ప్రమాదాల సంఖ్య.

**- జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి**

**వనపర్తి డిసెంబర్ 30.(అక్షరం న్యూస్):**
పోలీస్ అధికారులు సిబ్బంది తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్ల వల్ల గణనీయంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి అన్నారు.
శనివారం స్థానిక వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయము లోని సమావేశం మందిరం నందు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పత్రికా సమావేశంలో జిల్లా వార్షిక నేర నివేదిక వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో ప్రమాదాలను నివారించే లక్ష్యంగా పనిచేసిన జిల్లా పోలీసు యంత్రాంగం దానిని విజయవంతంగా పూర్తి చేసి గణనీయంగా ప్రమాదాలను తగ్గించగలిగామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో మహిళలపై జరుగు నేరాల సంఖ్య తగ్గుముఖం కావడంలో తోడ్పాటు అందించిన షీటీం బృందాలు చేసిన కృషి ఎంతగానో దోహదపడిందని తెలిపారు. ఆపద్ కాల సమయంలో ప్రజలకు మేమున్నాం అంటూ నిమిషాల వ్యవధిలో చేరుకుని డయల్ 100 సేవలను మరింత మెరుగుపరచుకొని జిల్లా వ్యాప్తంగా మూడు నిమిషాల లోపు పోలీసులు సంఘటన స్థలాలకు చేరుకునేలా సిబ్బందికి నిరంతరంగా అవగాహనను కల్పిస్తూ మెరుగుపరచడం జరిగింది. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా మత్తుపదార్థాల నిర్మూలనకై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీ చేస్తూ జిల్లాలో ఎటువంటి గంజాయి లాంటి మతపదార్థాలు లభించకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో పోలీసు ద్వారా ప్రజలకు చేసిన కార్యక్రమాలు వివరించారు. షీ టీం ఈ సంవత్సరం నందు 265 అవగాహన కార్యక్రమం ద్వారా వివిధ కళాశాలలో,



పాఠశాలల నందు విద్యార్థులకు, ప్రజలకు మహిళల రక్షణకై పోలీసు వ్యవస్థ తీసుకుంటున్న చర్యలు, సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, హ్యూమన్ ట్రాఫికింగ్ లాంటి అంశాలపై అవగాహనలు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు.
నూతనంగా ఈ సంవత్సరం ఆవిర్భవించిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రజలు పోగొట్టుకున్న మొత్తం 1412 మొబైల్ ఫోన్లలో 251 తిరిగి వారికి అందజేయడం జరిగింది అని, 170 బ్లాక్ చేయడం జరిగింది అని అన్నారు. సామాజిక మాధ్యమం అయిన ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ ద్వారా ప్రజలు చేసిన 187 కంప్లైంట్ లను తీసుకుని పరిష్కరించడం జరిగింది అని అన్నారు. ఈ సంవత్సరం ఒకరికి సివిల్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి కల్పించడం, ఒక జూనియర్ అసిస్టెంట్ కు సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి కల్పించడం జరిగింది అని అన్నారు.జిల్లాలో నమోదైన కేసులు గురించి ఆమె వివరించారు.ఈ పాత్రికేయ సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ , వనపర్తి సీఐ ఉమమహేశ్వర్ , కొత్తకోట సీఐ రవిపాల్ , ఆత్మకూరు సిఐ రత్నం, డిసిఆర్బి ఎస్సై జిల్లా ఎస్ఐలు పాల్గొన్నారు

## వరంగల్‌లో కొవిడ్ కలకలం..

**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్):**
వరంగల్ జిల్లా కేంద్రంలో కరోనా కలకలం సృష్టిస్తున్నది. వరంగల్ ఎంజీఎంలో ఆరుగురు చిన్నారులకు కరోనా నిర్ధారణ అయ్యింది. దీంతో ఎంజీఎంలోని పిల్లల వార్డులో 20 పడకలతో ప్రత్యేకంగా వార్డును ఏర్పాటు చేశారు. ఆయా చిన్నారులకు ప్రత్యేక వార్డులో చికిత్స అందజేస్తున్నారు. నగరానికి చెందిన ఆరుగురు చిన్నారులకు కొవిడ్ లక్షణాలు కనిపించాయి.
దీంతో కాకతీయ మెడికల్ కాలేజీలోని వైరాలజీ ఆర్టీపీసీఆర్ పరీక్షలు నిర్వహించగా.. చిన్నారులకు కొవిడ్ పాజిటివ్‌గా తేలినట్లు సమాచారం. ఇటీవల నీలోఫర్ ఆసుపత్రిలో ముగ్గురు చిన్నారులకు కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయిన విషయం తెలిసిందే. అయితే, కరోనా మహమ్మారి మళ్లీ కలవరానికి గురి చేస్తున్నది. ఇటీవల రాష్ట్రంలో మళ్లీ కేసులు పెరుగుతున్నాయి. అయితే, ఇందులో చిన్నారులు సైతం ఉండడం సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నాయి.

## ఆర్టీసీ భూములు లీజుకు!

**జీహెచ్ఎంసీలోని 13.16 ఎకరాలకు టెండర్లు**
**18 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం**
**ఆ మరుసటి రోజే టెండర్ ఫలితాల ప్రకటన**
**100 కోట్ల టర్నోవర్ కలిగిన సంస్థలకు చాన్స్**
**ఆదాయం సమకూర్చుకొనే పనిలో టీఎస్ఆర్టీసీ**

**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్):**
నిధుల సమీకరణ కోసం సంస్థ భూములను లీజుకు ఇవ్వాలని టీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. జీహెచ్ఎంసీ పరిధిలో సంస్థకు ఉన్న భూముల్లో 13.16 ఎకరాలు లీజుకు ఇచ్చేందుకు సిద్ధమైంది. కాచిగూడలో 4.14 ఎకరాలు, మేడ్చల్‌లో 2.83 ఎకరాలు, శామీర్‌పేటలో 3.26 ఎకరాలు, హకీంపేటలో 2.93 ఎకరాలు లీజుకు ఇచ్చేందుకు ఆన్‌లైన్‌లో టెండర్ దరఖాస్తులను ఆహ్వానించింది.

జనవరి 18 వరకు టెండర్లు దాఖలు చేసుకోవడానికి అవకాశం కల్పించింది. ఆ మరుసటి రోజే టెండర్ ఫలితాలు ప్రకటిస్తామని స్పష్టంచేసింది. టెండర్ దక్కించుకున్న సంస్థ మాత్రమే లీజుతో అక్కడ వ్యాపార లావాదేవీలను నిర్వహించాలని, ముందస్తు అనుమతి లేకుండా సబ్ లీజుకు ఇవ్వడం కుదరదని నిబంధనల్లో సంస్థ పేర్కొన్నది. కనీసం రూ.100 కోట్ల టర్నోవర్ కలిగిన సంస్థలకు అవకాశం ఇవ్వాలని టీఎస్ ఆర్టీసీ భావిస్తున్నట్టు తెలిసింది. టెండర్ వివరాల కోసం https://www.tsrtc.telangana.gov.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించింది.

## తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్):**
తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీవరకు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని వెల్లడించారు. 18న ఫస్ట్ లాంగ్వేజ్, 19న సెకండ్ లాంగ్వేజ్, 21న ఇంగ్లిష్, 23న మ్యాథ్స్, 26న సైన్స్ మొదటి పేపర్, 28న సైన్స్ రెండవ పేపర్, 30న సోషల్ స్టడీస్, 1వ తేదీన ఒకేషనల్ కోర్సువారికి సంస్కృతం, ఆరబిక్ మొదటి పేపర్, 2న రెండవ పేపర్ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.

## భారీగా సైబర్ క్రైం మోసాలు

**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్):**

రాష్ట్రంలో సైబర్ క్రైం మోసాలు భారీగా పెరిగాయి. సైబర్ నేరాల పట్ల పోలీసులు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నా ప్రతి రోజు ఎక్కడో ఓ చోట సైబర్ నేరగాళ్ల చేతుల్లో అమాయకులు మోసపోతున్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 30న సైబర్ నేరాల అదుపునకు ప్రత్యేకంగా 'తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేసింది. 2022లో సుమారు 50 వేల సైబర్ క్రైమ్ ఫిర్యాదులు నమోదు కాగా.. ఈ ఏడాది 85,030 ఫిర్యాదులు అందాయి.వీటిల్లో ఆర్థికపరమైన సైబర్ క్రైమ్స్ 65,877 ఉండగా, ఇతర ఫిర్యాదులు 19,153 ఉన్నాయి. అయితే, 1930కు వచ్చిన ఫిర్యాదుల నుంచి తెలంగాణ పోలీసులు 12,317 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, దేశంలోనే మొదటి స్థానంలో నిలిచారు. ఈ మొత్తం ఫిర్యాదుల్లో రూ.707,25,75,547 నగదు సైబర్ మోసగాళ్ల అకౌంట్లకు చేరగా, రూ.114.72 కోట్ల నగదును పోలీసులు హెూల్డ్ చేయగలిగారు. వీటిల్లో నిజమైన బాధితులను గుర్తించి రూ.7.29 కోట్ల నగదును అప్పగించారు. 149 కేసుల్లో నిందితులను అరెస్టు చేశారు. అనుమానాస్పద లావాదేవీల్లో 28,610 సిమ్‌కార్డులను బ్లాక్ చేశారు. సైబర్ మోసానికి గురైతే 1930కు కాల్ చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.

## మెగా డీఎస్సీతో టీచర్ల భర్తీ

కార్యక్రమంలో జరిగిన పనుల పురోగతిని సమీక్షించారు. కార్యక్రమంలో ఇంకా మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేసి, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలలో ఉన్న అవాంతరాలపై దృష్టిసారించాలని సీఎం ఆదేశించారు.

బదిలీల అంశంలో ఉన్న అవాంతరాలను, అభ్యంతరాలను అధిగమించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపాలని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. విద్యాలయాలకు విద్యుత్ బిల్లులకు సంబంధించి కేటగిరి మార్పునకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం సూచనలు చేశారు. విద్యాలయాలకు వ్యాపార, పారిశ్రామిక కేటగిరి కింద బిల్లులు వసూలు చేయడంపై తగిన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. పాఠశాలల్లో స్వీపర్లు, పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయడానికి ఉన్న మార్గాల గురించి అధికారులకు తగిన ఆదేశాలను జారీ చేశారు.

ఉమ్మడి జిల్లాకో స్కిల్ యూనివర్సిటీ
రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల్లో స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో ప్రారిశ్రామిక అవసరాలకు కావాల్సిన నైపుణ్యం గల ఉద్యోగాలను సాధించే విధంగా ఈ స్కిల్ యూనివర్సిటీలుండాలన్నారు. వీటిలో ఉపాధి ఆధారిత స్వల్పకాల, దీర్ఘ కాల కోర్సులను ప్రవేశ పెట్టాలని పేర్కొన్నారు. ఈ విషయంలో గుజరాత్, హర్యానా, రాజస్థాన్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న స్కిల్ యూనివర్సిటీలని అధ్యయనం చేయాలన్నారు. కొడంగల్ నియోజక వర్గంతోపాటు తొమ్మిది జిలాల్లో ఈ స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇందుకు విద్యాశాఖ, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖల కార్యదర్శులతో ప్రత్యేక కమిటీ వేసి తగు ప్రతిపాదనలను సమర్పించాలని సీఎస్‌ను ఆదేశించారు. సమావేశంలో సీఎస్ శాంతి కుమారి, ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాత్రి 8 గంటల నుంచే డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు

**హైదరాబాద్, డిసెంబర్ 30 (అక్షరం న్యూస్):**
డిసెంబరు 31న రాత్రి కొత్త సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని సిటీ ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులతోపాటు ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొనే యువతీ యువకులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆదివారం రాత్రి 8 గంటల నుంచే నగరంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. నగరంలో మొత్తం 31 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు ఉన్నాయని, ఒక్కో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని చెప్పారు. అయితే పబ్‌లు, క్లబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లు, హెూటళ్లు అధికంగా ఉండే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, ఎస్ఆర్‌నగర్, పంజాగుట్ట వెస్టుజోన్‌లోని తదితర ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి ఒక్కో పీఎస్ పరిధిలో 5 చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా పబ్‌లు, ప్రధాన జంక్షన్‌ల వద్ద నార్కోటిక్ బ్యూరో పరిధిలో డ్రగ్స్ డిటెక్షన్ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పోలీసులు చెప్పిన నియమనింబంధనలకు లోబడి వేడుకలు జరుపుకోవాలన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ప్రాణాలమీదకు తెచ్చుకోవడం, రోడ్డు ప్రమాదాలు చేసి ఇతరుల ప్రాణాలు తీయడం క్షమించరాని నేరమని గుర్తించాలని ఆయన సూచించారు. ఈవెంట్స్ నిర్వాహకులు కూడా కచ్చితంగా నిబంధనలు పాటించాలని ఏసీపీ విశ్వప్రసాద్ ఆదేశించారు.

# ఏఐటియుసి మాజీ అధ్యక్షులు కామ్రేడ్ వై.గట్టయ్యని సన్మానించిన నాయకులు.

## 1965లో టైపిస్ట్‌గా చేరి అంచెలంచెలుగా 2023 వరకు అధ్యక్షులుగా కొనసాగారు.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 30/అక్షరం న్యూస్:**

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఇటీవల జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాజీ అధ్యక్షులు కామ్రేడ్ వై.గట్టయ్య ని ఏఐటీయూసీ ఆర్జీ వన్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా పూలమాలలు, శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గట్టయ్య 1965 లో యూనియన్ లో టైపిస్ట్ గా చేరి బ్రాంచి ఉపాధ్యక్షులు గా ఉంటూ అంచెలంచెలుగా యూనియన్ లో ప్రధాన కార్యదర్శిగా,అధ్యక్షులు గా 2023 ఆగస్టు నెలలో జరిగిన 16 వ కేంద్ర మహాసభల వరకు ఉంటూ యూనియన్ కు,కార్మిక వర్గం కు అనేక సేవలను అందించారని వారు కొనియాడారు. ఈ సందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ ఎర్రజెండా ఏఐటియుసి తోనే కార్మిక హక్కులు సాధ్యమని,సంస్థ ను, కార్మికసంక్షేమం కోసం,యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని నాయకులకు,కార్యకర్తలకు సూచించారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు మాట్లాడగా,సిపిఐ జిల్లా



మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్,సంకె అశోక్, గండి ప్రసాద్,ఆకునూరి శంకరయ్య,సోహేల్, దొంత సాయన్న, బోయిని స్వామి,మానాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, నాగేంద్ర కుమార్, గుర్రం ప్రభుదాస్, సంపత్,తాని రాజబాబు,బండి మల్లేశ్,బలుసు రవి, రెడ్డి వెంకట స్వామి,ఎం.సత్యనారాయణ,ఎం ఏ గౌస్, శ్రీనివాస్,ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తో పాటు ఆఫీసు బేరర్స్, పిట్ కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్దిష్ట నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో సీఎంఆర్ రైస్ డెలీవరి చేయాలి

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ -30 అక్షరం న్యూస్**

నిర్దిష్ట నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు పౌర సరఫరాల శాఖ అధికారులతో కష్టం మిల్లింగ్ రైస్ వానాకాలం యాసంగి పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రధాన కార్యదర్శి,ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్రామ్ ప్రసాద్ లాల్ పాల్గోన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి వానకాలం యాసంగి 2022-23 సంవత్సరానికి సంబంధించి మిల్లర్లకు కేటాయించిన ధాన్యం రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ చేయాలనీ, సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ జరిగే విధంగా జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్షించిలి మంత్రి సూచనల మేరకు జిల్లాలో జాప్యం లేకుండా సిఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యం పూర్తి చేయాలని, ప్రతి రోజు రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యంతో నడిచి రోజువారి రైస్ డెలివరీ లక్ష్యాలను పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, రైస్ డెలివరీలో వెనుక బడుతున్న మిల్లులను గుర్తించి



అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## ఖానాపురం మాజీ ఎంపీపీ ఆకస్మిక మృతి





**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/డిసెంబర్ 30 అక్షరం న్యూస్ /**

మండలంలోనిమంగలవారిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ ఎద్దు చిన్న వీరయ్య అకస్మాత్తుగా మరణించగా వారిభౌతిక కాయనికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులును పరమర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిఈ కార్యక్రమంలోనర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి ఖానాపూర్ మండలం అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు మంగలవారిపేట ఎంపీటీసీ మూడు ఫుల్సింగ్ మరియు మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి..

### పరకాల మున్సిపల్ కమిషనర్ టి. శేషంజన్ స్వామి.




**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 30, అక్షరం న్యూస్.**

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పరకాల మున్సిపల్ కమిషనర్ టి. శేషంజన్ స్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన దరఖాస్తు కార్యక్రమంలో పరకాల పట్టణంలోని నాలుగో వార్డ్ కౌన్సిలర్ దేవునూరి రమ్యకృష్ణ మేఘనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ఈనెల 28 నుండి జనవరి 6 వరకు గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, రైతుభరోసా, రైతులు,రైతు కూలీలు అందరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత, టిపిఎస్ ఖురేష్ ,ఆర్ ఐ శివ, ఏవో శ్రీనివాస్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ చేరాలు, వార్డ్ ఆఫీసర్ కంది శిరీష, ఆర్పి షీలా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులను అందించే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

### అదనపు కలెక్టర్ శ్రామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ -30 అక్షరం న్యూస్**

ప్రజా పాలన దరఖాస్తులను అందించే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అదనపు కలెక్టర్ శ్రామ్ ప్రసాద్ లాల్ అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ శ్రామ్ ప్రసాద్ లాల్ పెద్దపల్లి మున్సిపాలిటీ లోని 13, 15వ వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీ కార్యక్రమ దరఖాస్తులను సమర్పించడానికి వచ్చే ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడంతో పాటు సహకారాన్ని అందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గ్రామ, వార్డు సభ మొదలైనప్పటి నుండి జనవరి 6 వరకు ఉంటుందని, వార్డు, గ్రామ సభల్లో తమ దరఖాస్తులను అందజేయని వారు జనవరి 6 వరకు అందజేయాలని ఆయన తెలిపారు.ప్రజాపాలన కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆయన పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చిన మహిళలతో దరఖాస్తుల పంపిణీ, నమోదు, వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలు దళారులను సంప్రదించకుండా ముందస్తుగానే ప్రజలకు దరఖాస్తులను అందజేస్తున్నామని, దరఖాస్తులను ఇంటి వద్దనే నింపుకొని గ్రామ, వార్డు సభలకు వచ్చి కౌంటర్లలో అందజేసి రసీదు పొందాలని అదనపు కలెక్టర్ సూచించారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, రెవెన్యూ, మునిసిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**సూర్యాపేట/నేరేడుచర్ల/డిసెంబరు 30(అక్షరం న్యూస్):-**

సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల ఎస్సై పరమేష్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలు, డ్రగ్స్ మత్తు మందులు, గంజాయి నిషేధం, సోషల్ మీడియా పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, పిల్లల పైన సోషల్ మీడియా ప్రభావం విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా విద్యార్థిని, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ పాఠశాల స్థానిక కౌన్సిలర్ అమరారపు లలిత భరత్ , కృష్ణవేణి స్కూల్ ప్రిన్సిపల్ మురారి శెట్టి రమేష్ , లైన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు , కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి,నాగార్జున,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పురస్కారాలను అందుకున్న వేములవాడ కళాకారులు...!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 30 (అక్షరం న్యూస్):**

శ్రీ సుమధుర నాట్యమండలి కొవ్వూరు నెల్లూరు జిల్లాలోని శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి పురమందిరము ఆంధ్ర,తెలంగాణ కళాకారుల సాంస్కృతిక సమ్మేళనము కార్యక్రమమునందు ప్రముఖ రంగస్థలకళాకారులు చిత్రకళా చైతన్యమూర్తి అయిన షేక్ ఖుద్దుస్ భాషా కళాసేవలో 50 వసంతాలు పూర్తి అయిన సందర్భమున అభినందనసంచిక సావనీర్ ఆవిష్కరణకార్యక్రమము అనంతరం తెలంగాణరాష్ట్రంలోని రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడపట్టణానికి చెందిన కళాకారులను ఘనంగా సన్మానించి పురస్కారాలతో పాటు నగదు 5000/- రూపాయలు ప్రధానంచేయడంజరిగిందిముందుగా సావనపెల్లి. శ్రీనివాస్, దుర్యోదన ఏక పాత్ర అభినయం ఆకట్టుకుంది. తదుపరి ఎల్ల. పోశెట్టి, కనపర్తి. హనుమన్లు, వారా ల. దేవయ్య, చిలుముల. రమేష్ చారి, నటించిన బొబ్బిలి బ్రాహ్మన్న నాటిక ప్రేక్షకులను అల్లరించింది. తదుపరి వనం రాజయ్య ఒగ్గు కథ నెల్లూరు ప్రజలను ఆకట్టుకుందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి భీదా మస్తాన్ రావు రాజ్యసభసభ్యులు,విశిష్ట అతిథి అనిల్ కుమార్ యాదవ్ నగర శాసనసభ్యులు నెల్లూరు,సభాధ్యక్షులు చిరంజీవి, ముఖ్య కార్యనిర్వహణాధికారి జిల్లా ప్రజా పరిషత్ నెల్లూరు జిల్లా,అతిధులు యెల్లపోశెట్టి గాయకులు వ్యవస్థాపక అధ్యక్షులు వేములవాడనృత్యకళానికేతన్ సేవాసంస్థ వేములవాడ, షేక్ ఖుద్దుస్ భాష,పోతునూరి.వెంకట్ చేతులమీదుగా అందుకున్నారు.

**పురస్కార గ్రహీతలు**

కళాతపస్వీ యెల్ల పోశెట్టి, గాయకులు,బొడ్డు రాములు రంగస్థలనటులు,సావనపెల్లి శ్రీనివాస్ రంగస్థలం నటులు,నాదమునుల రామారావు గాయకులు,వారాల దేవయ్య గాయకులు,వనం రాజయ్య ఒగ్గుకథ ప్రధాన కథకులు,కనపర్తి హనుమా%శీ%డ్లు రచయిత, కవి,గాయకులు యూట్యూబ్,చిలుముల రమేష్ చారి డైరెక్టర్ నటులు యూట్యూబ్. కళాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడా రు. తదుపరి వరాల. దేవయ్య. నెల్లూరు ప్రజలకుకృతజ్ఞతలు తెలియ జేశారు మమ్మల్ని ఆంధ్ర,తెలంగాణ కళాకారుల సాంస్కృతిక సమ్మేళమునకు అతిథులుగా ఆహ్వానించి మా కళాకారులు అందర్నీ ఘనంగా సత్కరించి పురస్కారములను అందజేసిన సుమధుర నాట్యమండలి వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ ఖుద్దుస్ భాష, వెంకట్ నాట్యమండలి సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు కళాభివందనములు తెలియజేశారు.

## హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతున్న బెజ్జంకి శ్రీకాంత్...!



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, డిసెంబర్ - 30 (అక్షరం న్యూస్):**

హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ పుట్టినరోజు వేడుకలు యువత జరుపుకోవాలి :హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్శనివారం రోజున కట్టరాంపూర్ లోని గిద్ద పెరుమాళ్ళ స్వామి కోశాల కేంద్రంలో గోవులకి కూరగాయలు ఆకుకూరల వితరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గాలి పెల్లి సాయి పవన్ జన్మదిన వేడుకలు గో సేవ చేస్తూ జరుపుకున్నారు .ఈవిషయంలో మాట్లాడుతూ హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్, గాలిపెల్లి సాయిపవన్ ని ప్రశంసిస్తూ ఇలాంటి ఆలోచనలు ఉండడం చాలా గొప్ప విషయమని కొనియాడారు .ఈ కార్యక్రమంలో జూపల్లి ధీరజ్ ,ఈసంపల్లి హేమంత్ ,గాలిపెల్లి రాఘవ ,హర్ష తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారికి ఘన సన్మానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 30 అక్షరం న్యూస్:**

సింగరేణి కంపెనీలో ఉత్తమ అధికారి అవార్డు తీసుకున్న సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మీనారాయణ ని టిబిజికెఎస్ ఆర్జీ -3 ఉపాధ్యక్షులు గౌతమ్ శంకరయ్య, సెక్యూరిటీ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. సీనియర్ సెక్యూరిటీ అధికారిగా విధులు నిర్వహిస్తూ సింగరేణి సంస్థకు ఎనలేని సేవలు అందించి మంచి పేరు వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవ శ్రీనివాస్,పొన్నం సదయ్య,బి.శివశంకర్,పి.రామయ్య,చిప్ప సురేష్,కె. రామస్వామి,ఎ.సదానందం,ముజాఫర్ ఖాన్ పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న రాజన్న భక్తుడు...!

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 30 (అక్షరం న్యూస్):**



శనివారం రోజున గోదావరిఖని కి చెందిన శ్రీమన్నారాయణ అనే భక్తుడు కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి దర్శనానికి వచ్చి తన పర్సు,మొబైల్ ఆలయం లో పోగొట్టుకున్నాడు. వెంటనే శ్రీమన్నారాయణ పోలీస్ కంట్రోల్ రూమ్ లో వున్న ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ కుమార స్వామి కి పర్సు, మొబైల్ ఫోన్ పొగట్టుకొన్న విషయం చెప్పగానే కుమారస్వామి మైక్ లో అనౌన్స్ చేయించాడు.రత్నంపేట గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే భక్తునికి అవి దొరకగాఎస్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి మరియు సిబ్బంది సహాయంతో బాధితునికి అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పిఎఫ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి,కానిస్టేబుల్స్ రవి,వీరేశం,రాజు మరియు సురేష్ లు భక్తుడు శ్రీకాంత్ నిజాయితీని మెచ్చుకొని స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు.శ్రీమన్నారాయణ కుటుంబ సభ్యులు ఎస్పీఎఫ్ సిబ్బంది కి మరియు భక్తుడు శ్రీకాంత్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాపాలనకు విశేష స్పందన

### - మంథని ఆర్డీఓ హనుమాన్ నాయక్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 30 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం ప్రజాపాలనకు విశేష స్పందన లభించిందనీ మంథని ఆర్డీవో హనుమ నాయక్ తెలిపారు. గ్రామ పంచాయతీలోని పరిధిలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంను ఆయన పరిశీలించారు. సుమారు గా 900 అభయ హస్తం దరఖాస్తులు, రేషన్ కార్డు కొరకు సుమారుగా 200 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, భగీరథ ఈ.ఈ పూర్ణ చందర్, డీ.ఎల్.పీ.ఓ తేజవత్ రాంబాబు, ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య, జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద కుమార్,సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఎంపీటీసీ ధర్మల రాజ సంపత్, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, ఎంపీడీఓ ఇనుముల రమేష్, డిప్యూటీ తహశీల్దార్ అన్నపురెడ్డి రాకేష్, ఏఈ (ఎన్.పి.డి.సి.ఎల్) కాల్వ మహేందర్ రెడ్డి, ఏఈ (పీఆర్) రవి కుమార్, ఏ.పీ.ఎం గొట్టే స్వరూప రాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్ రజిత, ఏఈఓ గుడికందుల.అరవింద్, సెక్రెటరీ లు పెండ్లి రమ్య, పురెల్లి ఆకాష్, జంజర్ల అమల, ఇరుగురాల.శ్రీనివాస్, అల్లి రామ్మోహన్, గుండ్రాతి శ్యామ్, పంబాటి పోషం, ఉపాధి ఈసీ రాసకొండ లక్ష్మణ్, టి.ఏ లింగాల సుప్రియ, ఎలబోయిన. మహేష్, ఫీల్డ్ అస్సిటెంట్ సందవేన జ్యోతి,ముప్పిడి నగేష్, సతీష్ కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం



**ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 29(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రం లో నీ ఎస్సీ కాలనీ కమ్యూనిటీ భవనంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం స్థానిక డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారుఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం సోదరి భావం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ ఎస్టీలకు రెండు గ్లాసుల పద్ధతిని నివారించడం ఎస్సీలను దేవాలయంలోనికి ప్రవేశించడం అదేవిధంగా అంటరానితనం నిర్మూలించడంతోపాటు విందులకు వినోదాల తారతమ్యాలు లేకుండా నిర్వహించుకోవడం కోసం ఇలాంటి సమావేశాలు దోహదపడతాయని అన్నారు చివరి వారం దళితవాడలో సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ ఎస్టి నిధులు సరియైన లబ్ధిదారులకు అందుతున్నా లేదా అనేది తెలుసుకోవడం కోసమే దళితవాడలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అదేవిధంగా అందరికీ సమానత్వం కలిగించే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా బాల కార్మికుల నియంత్రణ అరికట్టాలని సూచించారు ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలని డిప్యూటీ తాసిల్దార్ అన్నారుఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి చిన్నస్వామి జూనియర్ అసిస్టెంట్ అనిల్ గ్రామ పోలీసు అధికారి శంకర్ దళిత కమ్యూనిటీ కుల పెద్దలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## గ్రామస్తుల పూజలు



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**

అయోధ్య సీతా రాముల స్వామి వార్ల అక్షింతలు శనివారం ఉదయం రాజక్కపల్లి గ్రామంలోని శ్రీ శ్రీరామభక్తఆంజనేయదేవాలయమునకు భక్తుల దర్శనార్థం రాగ మెయిన్ రోడ్డు నుండి ఆలయం వరకు మేళతాలాలతో ఊరేగింపుగా వెల్లడం జరిగింది.గ్రామ పెద్దలు. యువకులు,మహిళలు,మరియు భక్తులు వచ్చి అక్షింతలని దర్శించుకొని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్, గ్రామస్తులు, పూజారి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద పాఠశాలలోఅలరించిన ఫుడ్ ఫెస్టివల్.

### 88 వంటకాలతో ఆకర్షించిన ఫుడ్ ఫెస్టివల్

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 30, అక్షరం న్యూస్.**



సుల్తానాబాద్ పట్టణం లోని వివేకానంద పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం, దాదాపు 88 వివిధ రకాల వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది.పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్ భూసారపు రవీందర్ సుజాత, ప్రిన్సిపాల్ కాసర్ల మధుసూదన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనందోత్సవాల మధ్య ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని వివేకానంద పాఠశాలలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, విద్యార్థిని విద్యార్థులకు అన్ని రంగాల్లో అనుభవం ఉండాలన్న లక్ష్యంతో వివిధ రకాల కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించే మరిన్ని కార్యక్రమాల్ని చేపడతామని అన్నారు.ఆనంతరం విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాసర్ల మధుసూదన్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ చందు, విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ సర్వీసెస్ అథారిటీపై అవగాహన పెంచుకోవాలి

**ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్**
**ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తాం**
**ప్రధాన మంత్రి నుంచి సామాన్యుడి వరకు సమాన హక్కులు ఉంటాయి**
**కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్**
**కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ**



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్- 30 అక్షరం న్యూస్**

లీగల్ సర్వీస్ అథారిటీ అందించే ఉచిత న్యాయ సేవలపై అవగాహన పెంచుకోవా లని, సామాన్య ప్రజలకు సైతం లీగల్ సర్వీస్ అథారిటీ గురించి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్ అన్నారు.శనివారం పెద్దపల్లిలోని రంగంపల్లి కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్, లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ఎం.అర్జున్ లతో కలిసి పాల్గొన్నారు. లోక్ ఆథాలత్ కేసులో వచ్చిన వివిధ కేసులను పరిశీలించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపడం నేరమని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వాహనదారులకు, ఓపెన్ డ్రింక్ చేసిన వారికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్ , కుటుంబ తగాదాలు, భార్యాభర్తల వివాదాలు కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి కేసులను పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్, లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.హేమంత్ కుమార్ మాట్లాడుతూ,లి రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం దేశంలోని ప్రతి పౌరుడికి ఉచిత న్యాయ సేవలు అందించే దిశగా లీగల్ సర్వీసెస్ అథారిటీని 1987 చట్టం ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు దేశంలో ఉన్న పౌరులందరికీ న్యాయ సేవలు అందించాలని లక్ష్యంతో లీగల్ సర్వీస్ అథారిటీ ఏర్పాటు చేశారని, దేశాన్ని నడిపే నాయకులు, ఉన్నతాధికారులు,అధికారులు సిబ్బంది, ప్రజలు అంతా వ్యవస్థలో భాగ్యమేనని, దేశ ప్రధాని నుంచి సామాన్యుడి వరకు అందరికీ సమాన హక్కులు ఉంటాయని, ప్రతి ఒక్కరికి అవసరమైన సమయంలో న్యాయ సేవలు అందించాలని రాజ్యాంగం హక్కుగా కల్పించిందని అన్నారు.తాజా అంచనాల ప్రకారం జనవరి 1 నాటికి ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరుతుందని, ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన దేశంగా భారతదేశం అవతరించిందని, ఇలాంటి సమయంలో అనేక భేదాభిప్రాయా లు ఉంటాయని, ప్రతి ఒక్కరికి న్యాయం అందించాలనే ఉద్దేశంతో లీగల్ సర్వీస్ అథారిటీ పనిచేస్తుందని అన్నారు.సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి ఎం.అర్జున్ మాట్లాడుతూ,లి ప్రతి ఒక్క పౌరునికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు లీగల్ సర్వీస్ అథారిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో లీగల్ సర్వీస్ అథారిటీలు ఏర్పాటు చేశామని, ప్రజలు తెల్ల కాగితంపై దరఖాస్తు సమర్పిస్తే వారికి న్యాయవాదిని ఏర్పాటు చేసి ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.లీగల్ సర్వీస్ అథారిటీ చట్టం ప్రకారం మహిళలకు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు, వివిధ బాధితులకు, 5 లక్షల లోపు తలసరి ఆదాయం ఉన్నవారికి ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు . క్రిమినల్ కేసులలో సైతం న్యాయ సేవలు అందిస్తామని దరఖాస్తు చేసుకున్న వారికి అవసరమైన బెయిల్ పిటిషన్లు వాదించడం, వారి కేసు వాయిదాలు వాదించడం జరుగుతుందని అన్నారు.లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందే అంశంపై ప్రతి ఒక్కరు ఇతరులకు సమాచారం అందజేయాలని, లీగల్ సర్వీస్ అథారిటీ సంపూర్ణంగా వినియోగించుకునే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్, కార్యదర్శి రెడ్డి శంకర్, వైస్ ప్రెసిడెంట్ డివిఎస్ మూర్తి, సంయుక్త కార్యదర్శి కే. వాసు, గ్రంథాలయ కార్యదర్శి బి.సంతోష్ కుమార్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి సత్యనారాయణ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డివి రమణారెడ్డి, జూనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కే .శ్రీధర్, బి .గణేష్, వీ రమేష్, ఇతర న్యాయవాదులు వి. తిరుపతి రావు,అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ టి. జ్యోతి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, లయన్స్ క్లబ్ సభ్యులు వెంకటేశ్వర రావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ మస్తాన్ వలి, ఇండియన్, యూనియన్ బ్యాంకు అధికారులు, కక్షిదారులు, పల్లవి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభను ప్రదర్శించేందుకు యువజనోత్సవాలు చక్కటి వేదికగా నిలుస్తాయి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**
**-విజేతలుగా నిలిచినవారు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో రాణించాలి**
**-మన సాంస్కృతిక కళలు, సంప్రదాయాల సంరక్షణకు అవసరమైన చర్యలు**
**-యువజనోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ -30 అక్షరం న్యూస్**

యువతీ, యువకులు తమలోని ప్రతిభను ప్రదర్శించేందుకు యువజనోత్సవాలు చక్కటి వేదికగా నిలుస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.శనివారం స్థానిక అమర్ చంద్ కళ్యాణ మండపంలో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల ముగింపు కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పాల్గొన్నారు.శనివారం ఉదయం నిర్వహించిన యువజనోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో సాంస్కృతిక పోటీలను జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్ స్వామీ వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.సాయంత్రం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పాల్గొని మాట్లాడుతూ,లి ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద చేసిన సేవలకు గుర్తుగా వారి జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా పలు కార్యక్రమాలు చేపట్టి యువతకు క్రీడా, సాంస్కృతిక పోటీలను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో నిర్వహిస్తున్నదని, ఇందులో భాగంగానే ఈ రోజు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించామని అన్నారు.స్వామి వివేకానంద యువతకు దిశా నిర్దేశం చేశారని, వారి ఆశయ సాధనకు పాటుపడాలని తెలిపారు. భవిష్యత్తులో మనం ఏమి కావాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధనకు పట్టుదలతో కృషి చేయాలని, సాధించగలమనే భావన, కృషి, పట్టుదల ఉంటే తిరుగులేని తమ శక్తితో వ్యక్తిత్వంగాను, సామాజికంగా ఎదగవచ్చని తెలిపారు.యువకులు తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర, జాతీయస్థాయిలో నిర్వహించే పోటీలలో సైతం రానించి మన పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. మన ప్రాంత సాంస్కృతిక కళలు, సంప్రదాయాలను మనమంతా కాపాడుకోవాలని, దానికోసం ప్రభుత్వం తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సురేష్ మాట్లాడుతూ,లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కమిటీని ఏర్పాటు చేసి జాతీయత ఉట్టిపడేలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, జిల్లా స్థాయి పోటీలలో గెలుపొంది మొదటి స్థానంలో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా ప్రతిభను చాటి జిల్లాకు పేరు తీసుకొని రావాలని తెలిపారు.అనంతరం జానపద నృత్య, గేయ పోటీలలో గెలుపొందిన వారికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా జాతీయ అవార్డు గ్రహీతలు ఈదునూరి శంకర్, కొండా రవి, కె. ఆంజనేయులు, ఎస్ కనకయ్య, నరసింగం వ్యవహరించగా, కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులందరికీ జిపిఎఫ్ అమలు చేయాలి

### -డిప్యూటీ సీఎం భట్టికీ వినతి పత్రం ఇచ్చిన కార్మిక సంఘం 1535 నాయకులు

భద్రాద్రికొత్తగూడెం, పినపాక, డిసెంబర్వ 30(అక్షరంన్యూస్ ):విద్యుత్ ఉద్యోగులందరికీ జీపీఎఫ్ అమలు చేయాలని రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కార్మిక సంఘం-1535 నాయకులు కోరారు. మణుగూరులోని బి.టి.పి. ఎస్ కర్మాగార సందర్శనకు శనివారం వచ్చిన భట్టి ని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఏ వజీర్, ప్రధాన కార్యదర్శి డి. రాధాకృష్ణ, జన్కో అధ్యక్షులు పి.రాము తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. జీ.వో నెంబర్ -119 అనుసరించి కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. జీవో నెంబర్- 6 ను రద్దుచేసి సెకండ్ డిపెండెంట్ జాబ్స్ ఇవ్వాలని పేర్కొన్నారు. కేటీపీఎస్ పాత ప్లాంట్ నుంచి బి టి పి ఎస్, వై టి పి ఎస్ కు పంపించిన కార్మికులను తిరిగి కే.టీ. పీ.ఎస్ ఐదు, ఆరు, ఏడోదశ లకు బదిలీ చేయాలని కోరారు. కూల్చివేసిన కేటీపీఎస్ పాత ప్లాంట్ స్థానంలో నూతనంగా మరో విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలని సూచించారు. కొత్తగా నిర్మితమైన బిటిపిఎస్, వైటీపీఎస్,పులిచింతల కర్మాగారాల్లో శాంక్షన్డ్ పోస్టు మంజూరు చేయాలని కోరారు.2013 సంవత్సరంలో జాయిన్ అయినా కార్మికులకు ఇప్పటివరకు పదోన్నతులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్లకు ప్రస్తుతం ఇస్తున్న స్టాండర్డ్ రూల్స్ రద్దు చేసిన ఏ పిఎస్ఈ బి అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో



యూనియన్ బి టీ పి ఎస్ రీజన్ అధ్యక్షులు వి. ప్రసాద్ ప్రధాన కార్యదర్శి రామచందర్ రాష్ట్ర నాయకులు ఎం.శ్రీధర్, అంబాల శ్రీను, అయిత వెంకటేశ్వర్లు,సిద్దుల హుస్సేన్, తుంపూరి అనిల్, చిక్కా వెంకటరమణ, శ్రీహరి, తోట గోపి, రవిచంద్ర, వీరబాబు మహిళా నాయకురాలు సునీత, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే వారధి ఉద్యోగాలు.

**నడిపించేది మొత్తం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపలా?**
**వెబ్ సైట్లో మెరిట్ లిస్టు పెట్టరు,**
**కొంతమంది అర్హులైన వారినిలి లిపిలవరు,**
**పారదర్శకంగా జరగని వారథి ఉద్యోగాల ఇంటర్వ్యూలు.**
**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు.**
**ఆస్పత్రికి ఎలాంటి సంబంధం లేని ప్రిన్సిపల్ సిబ్బందిని ఇబ్బంది పెడుతున్న వైనం.**
**ఎమ్మెల్యే మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ని బదిలి చేయండి.**
**మద్దెల దినేష్.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 30/అక్షరం న్యూస్:**

గోదావరిఖని ప్రాంతంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఔట్ సోర్సింగ్ పద్దతిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు కొరకు వారధి ద్వారా నోటిఫికేషన్ ఇవ్వడం జర్గిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటి అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు.వారథి నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు అంటే పారదర్శకంగా నియమ నిబంధనలు తుచా తప్పకుండా పాటించి అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం ఉంటుందని కాని ఈసారి వారధి ద్వారా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటే ఈసారి కనీసం వెబ్సైట్లో కూడా లిస్టులో పెట్టకపోవడం లో ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి గతంలో వారధి ద్వారా నోటిఫికేషన్ విడుదలైనప్పటికీ పారదర్శకంగానిర్వహించినటువంటి ఉద్యోగాలు ఇప్పుడు ఎందుకు నిర్వహించలేదని వారు ప్రశ్నించారు.వారధి ద్వారా దాదాపు 70 కి పైగా ఉద్యోగాలు స్టోర్ కీపర్ /స్టెనో టైపిస్ట్/రికార్డు క్లర్క్/రికార్డు అసిస్టెంట్ /డాటా ఎంట్రీ ఆపరేటర్,ల్యాబ్ అటెండెంట్స్, డార్క్ రూమ్ అసిస్టెంట్ /డిజిటల్ ఇమేజింగ్ టెక్నాలిజిస్ట్, రేడియోగ్రఫీ టెక్నీషియన్, ఈసీజ టెక్నీషియన్,సిటీ స్కాన్ టెక్నీషియన్,అనేస్తేషియా టెక్నీషియన్, దోబీ /పాకెర్స్,ఎలక్ట్రిషియన్ ఫోరెమెన్ /ఎలెక్ట్రిషన్స్, ప్లంబర్, ఏసీ మెకానిక్, డ్రైవర్స్, థియేటర్ అసిస్టెంట్/ అటెండెంట్స్, గ్యాస్ ఆపరేటర్. వార్డ్ బాయ్ / సట్ స్టాఫ్ ఉద్యోగ ప్రకటనకు సంబంధించి వారధి సొసైటి విడుదల చేస్తే ఉపాధి కల్పన అధికారి, వారథి సంబందించిన జిల్లా కమిటీ అదికారుల పర్యవేక్షణలో ఇంటర్వ్యూలు నిర్వహించాల్సి ఉంటుంది కానీ కేవలం ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ కళాశాల సిబ్బంది ఒక గ్రూప్ గా ఏర్పడి పెద్దపల్లి లో వీరంతా కలిసి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని చాలా వరకు అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులకు ఎలాంటి ఫోన్లు కానీ పిలుపు కానీ రాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సారి మొత్తం పేరుకే వారథి కానీ ఉద్యోగాల నియమాకం మాత్రం నడిపించేది మెడికల్ కళాశాల ప్రిన్సిపలే అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రిన్సిపల్ చేయబట్టి అర్హులైన నిరుద్యోగులు ఉద్యోగాలు కోల్పోతున్నారని విమర్శించారు.ఉదాహరణకు ఒక ఉద్యోగానికి చివరి తేదీ నాడు అరగంట ముందు మూడు అప్లికేషన్లు మాత్రమే ఉంటే గడువు ముగిసినాక ఎనిమిది అప్లికేషన్లు ఏ విధంగా వస్తాయి అని ప్రశ్నించారు.ఆస్పత్రిలో పారామెడికల్ సిబ్బంది ఆస్పత్రి ఏర్పాటు అయినప్పటి నుండి పనిచేస్తున్న వారిని తొలగిస్తామని ఎలాంటి సంబంధం లేని ప్రిన్సిపల్ బెదిరించడం ఏమిటని హెచ్చరించారు. పరామెడికల్ సిబ్బంది, మరియు దోబి సిబ్బంది వారథి ద్వారానే వారికి వారి ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆస్పత్రికి ఎలాంటి సంబంధం లేని ప్రిన్సిపల్ గారు ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బందిని అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నరని ఆస్పత్రి పై ప్రిన్సిపల్ గారి పెత్తనం ఎంటి అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు స్థానిక నూతనంగా గెలిచిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రిన్సిపల్ పై సమగ్ర విజిలెన్స్ విచారణ జర్పించాలని అనంతరం బదిలీ చేయాలని లేని యెడలఆందోళనలు తప్పవని హెచ్చరించారు.ఇప్పటికైనా వారధి నోటిఫికేషన్ గతంలో నిర్వహించిన విధంగానే పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్ జోక్యంతో ఉద్యోగాల నియామకాలు ఇష్టానుసారంగా నిర్వహిస్తే నిరుద్యోగులను మోసం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు అని మద్దెల దినేష్ హెచ్చరించారు.

# బుర్రకథ కళాకారునికి ఘన నివాళులర్పించిన ప్రముఖులు



భద్రాద్రి జిల్లా/ సుజాతనగర్/ డిసెంబర్.30/ అక్షరం న్యూస్‌బీ ప్రముఖ బుర్రకథ కళాకారుడు, మరియు సీనియర్ రిపోర్టర్ సుగుణారావు తండ్రి గోరింట్ల ధర్మరాజు కి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. సుజాతనగర్ మండలం, సింగభూపాలెం కు చెందిన గోరింట్ల ధర్మరాజు 77 సం శుక్రవారం మరణించారు. శనివారం జరిగిన ఆయన అంతిమ యాత్రలో పాల్గొని, నివాళులు అర్పించిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.కె .సాబీర్ పాషా,

ప్రముఖ పర్యావరణ వేత్త మొక్కల వెంకటయ్య, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, యస్.సి.సెల్.రాష్ట్ర అధ్యక్షులు జినుగు బాల శౌరి, సింగరేణి ఏ. జి. ఎం. గొనె శ్రీకాంత్, మేరెడ్డి జనార్ధన్ రెడ్డి, భద్రాద్రి జిల్లా నమస్తే తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ కె.వెంకటేశ్వరరావు, తోటి నమస్తే తెలంగాణ రిపోర్టర్స్ బృందం, జిల్లా బి.యస్.ఐ.అధ్యక్షురాలు కమలారాని,హరిత దీక్ష వ్యవస్థాపకులు మొక్కల రాజశేఖర్ రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా, ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు కె.హెచ్.ప్రసాద్, సభ్యులు రాయి లక్ష్మి, బన్ గీ సాహెబ్, ముత్యాల రాజేష్, బి.లక్మి, శంకర్, బిక్కులాల్, ప్రముఖ గాయకులు వెంకటముత్యం, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు డి. వెంకటేశ్వరరావు, రవి, ఉపసర్పంచ్ పొదిల శ్రీను లు పాల్గొని, ఘనంగా నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## మూడవ రోజు కూడ ప్రజా పాలన జోరు

**పెద్ద సంఖ్యలో దరఖాస్తులు.**





సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),డిసెంబర్ 30, అక్షరం న్యూస్.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన మూడవ రోజు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు, 6వ వార్డులో కొనసాగింది.ఉదయం నుండి ప్రారంభమైన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ప్రజలు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. పట్టణం లోని సుభాష్ నగర్ పాఠశాల తో పాటు శ్రీవాణి కళాశాల లో దరఖాస్తులను స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. ఉదయం 8 గంటల నుండి ప్రజలు చేరుకొవడం తో ప్రజా ప్రతినిధులు అధికారులు మహిళలకు సహకరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కౌన్సిలర్లు జ్ఞానేశ్వరి గుణపతి, వర ప్రదీప్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన కార్యక్రమం తో ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేందుకు గ్రామీణ స్థాయి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారు.ప్రజలు రేషన్ కార్డ్ ఆధార్ కార్డ్ జిరాక్స్ ఫోటోతో పూర్తి చేసిన దరఖాస్తులను అందించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ మేనేజర్ కలిముద్దిన్,స్పెషల్ ఆఫీసర్ భాస్కర చారి ఏ.ఈ శంకర్ అంగన్వాడి టీచర్లు ఏ.ఎన్.ఎం.లు ఆశ వర్కర్లు,మున్సిపల్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు శృతి మించితే చర్యలు తప్పవు !!

**ఎన్టిపిసి, పోలీస్ వారి హెచ్చరికలి**



జ్యోతి నగర్ డిసెంబర్ హలో30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకునే వివిధ కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు దారి తీయకూడదని ఎన్టిపిసి ఎస్ఐ బి జీవన్ అన్నారు. ఈ కార్యక్రమం నుంచి ఆయన మాటల్లోప్రతి సంవత్సరం డిసెంబర్ 31అర్థ రాత్రి ప్రజలు ఆనందోత్సాహాలతో, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఉండడం మనం గమనిస్తున్నాం. ఈ క్రమంలో, తీపి జ్ఞాపికగా ఉండవలసిన నూతన సంవత్సర వేడుకలు శృతి మించితే చేదు జ్ఞాపకం గా జీవితాంతం మిగిలిపోయిన సందర్భాలు కోకొల్లలు.అందుకే ఈ సం వత్సరం నూతన సంవత్సర వేడుకలు శృతి మించకుండా పోలీసుల సూచనలు తప్ప కుండా పాటించ వలసిందిగా తెలియజేస్తున్నాం !!?? నూతన సంవత్సర వేడుకలను ప్రజలు తమ కుటుంబ సభ్యుల సమక్షంలో ఇంటివద్దనే ఆనందంగా జరుపుకోవాలి ! తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఇంట్లో తమతో వేడుకలు జరుపుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలి యువకులు తమ తల్లిదండ్రులతో మిత్రులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటామని బయటకు వెళ్లి మిత్రుల గదుల్లో మద్యం సేవించి అర్ధరాత్రి దాటిన తర్వాత మోటార్ సైకిల్ లను మితిమీరిన వేగంతో నడిపి ప్రమాదాల బారిన పడిన సంఘటనలు గతంలో మనకు తెలుసు. కావున యువకులు ఎవరు కూడా అర్ధరాత్రి దాటిన తర్వాత మద్యం సేవించి వాహనాలు నడిపే ప్రయత్నం చేయ రాదు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకొనుటకు ఎక్కడ కూడా ఎటువంటి ప్రత్యేక కార్యక్రమాలకు అనుమతి లేదు. శబ్దకాలుష్యముకు కారణమయ్యే డీజే లు మొదలైన వాటిని వినియోగించరాదు. టపాసులు పేలుస్తూ ఇతరులకు అసౌకర్యం, ఇబ్బంది కలిగించ రాదు. వేడుకలలో శృతి మీరి ప్రవర్తించే వారిపై కొరడా ఝులిపించడానికి 31వ తేదీ రాత్రి 9:00 గంటల నుండి డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేయుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. మైనర్లు మోటార్ సైకిల్ నడుపుతూ రోడ్లపై కనిపిస్తే ఆ మోటార్ సైకిల్ యజమానిపై మరియు తల్లిదండ్రుల పై చర్యలు తీసుకోబడును.కావున నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని, ఒక చక్కటి సాంప్రదాయానికి నాంది పలకాలని కోరుతున్నాము



## క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసిన సర్పంచ్

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), డిసెంబరు 30: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో క్రీడాకారులకు సర్పంచ్ పోకల శివకుమార్ శనివారం క్రికెట్, వాలీబాల్ కిట్లతో పాటు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామీణ స్థాయిలోని క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రికెట్, వాలీబాల్ కిట్లు దోహదపడతాయని. గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడలలో రాణించాల్సిన అవసరం ఉందని అన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాద రాములు, పంచాయతీ కార్యదర్శి కవిత, సుబాన్ ఆలీ, రాయపు రెడ్డి, రాఘవ్న రెడ్డి, కర్మికొండ నాగేష్, సింగారపు సుజిత్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వభారతి హైస్కూల్లో 2023 ముగింపు ఉత్సవాలు

జ్యోతి నగర్ డిసెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

2023 ముగింపుగా విశ్వభారతి హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులచే ఫుడ్ ఫెస్టివల్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు. 2023 ముగింపు వేడుకలను చిన్నారులు తయారు చేసినటువంటి వంటకాల తో ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. వంటలపై వారికి అవగాహన పెంచేందుకు మరియు సొసైటీలో క్రయ విక్రయాలను ఏ విధంగా మెయింటెన్ చేయాలో తెలుసుకునేందుకు విద్యార్థులచే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపుగా పిల్లలు, మరియు వారి యొక్క తల్లిదండ్రులు తయారు చేసినటువంటి దాదాపుగా 200కు పైగా వెరైటీలు ఫుడ్ ఐటమ్స్ తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ పాఠశాల హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్, ఇన్చార్జెస్ శ్రీనివాస్, ధనలక్ష్మి, లీడ్ కోఆర్డినేటర్ సునీత, లక్ష్మీ కుమారి, నాగమణి లు పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ గారు మాట్లాడారు, పిల్లలను మరియు స్టాఫ్ ను అభినందించారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ వినోద్ కుమార్

కరీంనగర్, మానకొండూర్ డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన ఫ్యాక్స్ వైస్ చైర్మన్ పంజాల శ్రీనివాస్ గౌడ్ తల్లి శాంతమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినిపెల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మానకొండూర్ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బీఆర్ఎస్ నాయకులు పిట్టల మధు, వాల ప్రదీప్ రావు, వాల రమణా రావు, రాంసాగర్, మూల కరుణాకర్ గౌడ్, డా. శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బత్తిని భూమయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి కాల్వల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి చెస్ పోటీలో ప్రతిభ చాటిన ఎలిగేడు విద్యార్థులు...




సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) డిసెంబరు 30, అక్షరం న్యూస్.

తమిళనాడు స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్కూల్ గేమ్స్ చదరంగం పోటీలో ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన తాటిపల్లి వినిలా, విశాల్,ప్రతిభ కనబరిచారు.

వారికి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు దీపక్ కుమార్ తో పాటు నిర్వాహకులు ప్రశంస పత్రం అందజేశారు.ఈ పోటీలు డిసెంబర్ 26 నుండి 30 వరకు తమిళనాడులోని వేలూరు లో జరిగాయి.ఈ కార్యక్రమంలో తెలంగాణ డెమోక్రటిక్ చెస్ డెవలప్మెంట్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కంకటి అనూప్ కుమార్, కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు, పాల్గొన్నారు.

## డిసెంబర్ 31రోజు ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు

**పట్టణ సిఐ ఉపేందర్**



రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్- 30 (అక్షరం న్యూస్):

నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని డిసెంబర్ 31 రాత్రి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా కఠిన చర్యలు తప్పవని సిరిసిల్ల పట్టణ సిఐ ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మైనర్, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగవచ్చని, తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వరాదన్నారు. పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కావున అధిక వేగంతో వాహనాలు నడుపరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తుల గురించి జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదన్నారు. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం మరియు వాహనాలతో ర్యాలిగా వెళ్లడం చేయరాదు. రోడ్లపై టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదు.డీజే లు నిషేధించడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వాడినట్లు అయితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాత్రి సమయాల్లో త్రిబుల్ రైడింగ్ ,సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడుపుతూ శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశంలో మద్యపానం నిషేధించబడింది బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఐ శ్రీనివాస్ రావు, ట్రాఫిక్ ఎస్. ఐ ఎస్. రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుంది-ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్




వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-ఎండపల్లి మండలం రాజరాంపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూనూతన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్య శ్రీ పరిధి పెంపు వంటి హామీలను అమలు చేయడం జరిగిందని,దరఖాస్తుదారుల నుండి అధికారులు పూర్తి సమాచారం తీసుకొని దానికి తగిన విధంగా దరఖాస్తును పూరించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,ధరఖాస్తు చేసుకునే వారు సంబంధిత పత్రాలను అధికారులకు సమర్పించాలని,కేవలం ఆరు గ్యారెంటీలకు సంబందించిన ధరఖాస్తులు కాకుండా మీ గ్రామానికి చెందిన ఎటువంటి సమస్య ఉన్న దాన్ని కూడా అధికారులకు ఇవ్వాలని అట్టి వాటిని కూడా పరిశీలిస్తామని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,సర్పంచ్ మురళి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, ఎంపిటిసిమల్లేశం,విజయ్, రమేష్,శ్రీనివాస్, సంజీవ్,మహేష్,వెంకటేష్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర**



జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 30: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని గబ్బెట, పతేషాపూర్, కోడూరు, మేకలగట్టు, కోమల్ల, వెల్లి గ్రామాలలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించారు. పతేషాపూర్ లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర పాల్గొని ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించిన ప్రయోజనాలను ప్రజలకు వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు గ్రామాలకు చెం దిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యకుడు లింగాల లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి, ఎంపిటిసి గ్యార నాగరాజు, సర్పంచ్ హయతలి, సర్పంచులు కొయ్యడ మల్లేష్, జిట్టే బోయిన రాజు, తాహ్ సిల్దార్ యుగంధర్, ఎంపీడీవో మహమ్మద్ అసీమ్, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, నాయకులు గొట్టం కరుణాకర్ రెడ్డి, యామంకి శ్రీనివాస్, శిరీష సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు శృతి మించితే చర్యలు తప్పవు!!

**ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,గోదావరిఖని 1టౌన్.**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 30/అక్షరం న్యూస్:

ప్రతి సంవత్సరం డిసెంబర్ 31అర్ధ రాత్రి ప్రజలు ఆనందోత్సాహాలతో,కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఉండడం మనం గమనిస్తున్నాం.ఈ క్రమంలో,తీపి జ్ఞాపికగా ఉండవలసిన నూతన సంవత్సర వేడుకలు శృతి మించితే చేదు జ్ఞాపకం గా జీవితాంతం మిగిలిపోయిన సందర్భాలు కోకొల్లలు.అందుకే ఈ సంవత్సరం నూతన సంవత్సర వేడుకలు శృతి మించకుండా పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాలని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రమోద్ రావు తెలిపారు.నూతన సంవత్సర వేడుకలను ప్రజలు తమ కుటుంబ సభ్యుల సమక్షంలో ఇంటివద్దనే ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఇంట్లో తమతో వేడుకలు జరుపుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలి.యువకులు తమ తల్లిదండ్రు లతో,మిత్రులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటామని బయటకు వెళ్లి మిత్రుల గదుల్లో మద్యం సేవించి అర్ధరాత్రి దాటిన తర్వాత మోటార్ సైకిల్ లను మితిమీరిన వేగంతో నడిపి ప్రమాదాల బారన పడిన సంఘటనలు గతంలో మనకు తెలుసు. తమ కొడుకు ఇంటికి వస్తాడు అని ఎదురు చూసే తల్లిదండ్రులకు కడుపు శోకం మిగిలే అవకాశం ఉంది. కావున యువకులు ఎవరు కూడా అర్ధరాత్రి దాటిన తర్వాత మద్యం సేవించి వాహనాలు నడిపే ప్రయత్న చేయరాదని తెలిపారు.నూతన సంవత్సర వేడుకలు జరుపుకొనుటకు ఎక్కడ కూడా ఎటువంటి ప్రత్యేక కార్యక్రమాలకు అనుమతి లేదు.శబ్దకాలుష్యముకు కారణమయ్యే డీజే లు మొదలైన వాటిని వినియోగించరాదు. టపాసులు పేలుస్తూ ఇతరులకు అసౌకర్యం,ఇబ్బంది కలిగించ రాదు.వేడుకలలో శృతి మీరి ప్రవర్తించే వారిపై కొరడా ఝులిపించడానికి 31వ తేదీ రాత్రి 9:00 గంటల నుండి డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేయుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున గమనించగలరు.ఎవరైనా శ్రుతిమించి మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ కనిపిస్తే, వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.యువకులు మోటార్ సైకిల్ సైలెన్సర్ తీసివేసి పెద్దగా శబ్దం చేస్తూ మోటార్ సైకిల్ ను ప్రమాదకరంగా నడుపుతూ కేరింతలు కొడుతుంటారు. మైనర్లు మోటార్ సైకిల్ నడుపుతూ రోడ్లపై కనిపిస్తే ఆ మోటార్ సైకిల్ యజమానిపై మరియు తల్లిదండ్రుల పై చర్యలు తీసుకోబడును.నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ,ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని,ఒక చక్కటి సాంప్రదాయానికి నాంది పలకాలని సిఐ ప్రమోదరావు కోరారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు...



సుల్తానాబాద్,( పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 30 అక్షరం న్యూస్.

జూలపల్లి మండలంలోని తెలికుంట,వడ్కాపూర్, సుల్తానాబాద్ మండలంలోని రేగడిమద్దికుంట గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకారణ కార్యక్రమాన్ని శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శనివారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ ప్రజాపాలన ద్వారా గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విధంగా ఎన్నికల సమయంలో తమ పార్టీ అధిష్టానం ప్రకటించిన 6 గ్యారంటీలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేయడానికి ప్రజల వద్దకే ప్రజాపాలన అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తమ హామీల్లో భాగంగా ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షలకు పెంపు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీలను అమలు పర్చామని వివరించారు. ప్రజాపాలన కార్యక్రమం కింద మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ గృహాల పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నమని,గ్రామంలోని ప్రతి కుంటుంబం అర్హత కలిగిన పథకాలకు దరఖాస్తులను సమర్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తులు సమర్పించలేనివారు 2024 జనవరి 6వ తేదీవరకు పంచాయతీ కార్యదర్శికి ఇవ్వాలని సూచించారు. అర్హత గల వారందరూ దరఖాస్తు చేసుకొనే విధంగా పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, జెడ్పీటీసీ, ఎంపీపీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకుల తో పాటు గ్రామ ప్రజలు కూడ పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తుల వెల్లువ!



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం పథకాల కోసం శనివారం గంగారం మండల కేంద్రంతో పాటు తిరుమలగండి మడగూడెం కోమట్లగూడెం గ్రామాల్లో గ్రామస్తులుపెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకంలో భాగంగా ప్రజల నుండి అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. లబ్ధిదారులు కంగారు పడకుండా జనవరి 6వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది అన్నారు. గ్రామాల్లో 10 కౌంటర్లను ఏర్పాటు చేసి లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లు ఈసం రమ చుంచ వెంకటలక్ష్మి చింత సారక్క తాసిల్దార్ సి రాము ఎంపిడివో విఅపర్ణ ఎ సత్యనారాయణ ఎం పిఓ సిడిపిఓ నిలోఫర్ అజ్మీ ఐకెపి ఎపియం శ్రీ నివాస్ వ్యవసాయ శాఖ ఎఇఓ అన్వేష్ రెవెన్యూ సిబ్బంది అంగన్ వాడి ఆశ కార్యకర్తలుగ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.



# పెద్దపల్లిలో బస్‌డిపో ఏర్పాటుకు వినతి

- **రవాణాశాఖ మంత్రి పొన్నంకు వినతి ప్రతం ఇచ్చిన కాంగ్రెస్ రాష్టనాయకులు**

పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 30 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొండి సతీష్ వినతి ప్రతం అందజేశారు శనివారం సచివాలయంలో రాష్ట్ర రవాణాశాఖమంత్రిని కలిసి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు ద్వారా రిమోట్ ఏరియాలకు బస్ సౌకర్యం కల్పించే అవకాశం ఉంటుందని ముఖ్యంగా జిల్లా కేంద్రంలో చదువుకోవడానికి చిన్న చిన్న ఉద్యోగాలు చేయడానికి వచ్చే యువతకు ఉపయోగకరంగా ఉంటుందని మంత్రికి వివరించటం జరిగింది దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకులాంగా స్పందించినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంకె రాంమూర్తి బొడ్డుపల్లి సంపత్ రాజు రవి నారాయణ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రజాపాలన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించాలి

- **ప్రజల వద్దకే కాంగ్రెస్ పాలన సద్వినియోగం చేసుకోవాలి**
- **పథకాలు ప్రజలందరికీ అందాలి మున్సిపల్ కమిషనర్ కౌన్సిలర్ కు సూచన**
- **ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణరావు**



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 30 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని 16,17వ వార్డు చందపల్లిలొ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ 3వ రోజు ప్రజాపాలన ద్వారా గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విధంగా మా పాలన కొనసాగుతుందని ఎన్నికల సమయంలో సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేయడానికి ప్రజల వద్దకే ప్రజాపాలన అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అన్నారు ఇచ్చిన హామీల ప్రకారం ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ రెండు హామీలను అమలు పరచడం జరిగిందని ప్రజాపాలన కార్యక్రమం కింద మహాలక్ష్మి రైతుభరోసా గృహజ్యోతి చేయూత ఇందిరమ్మ గృహాల పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు గ్రామంలోని ప్రతి కుంటుంబం వారికి అర్హత కలిగిన పథకాలకు దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తులు సమర్పించలేనివారు 2024 జనవరి 6వ తేదీవరకు పంచాయతీ కార్యదర్శికి ఇవ్వాలని సూచించారు గ్రామంలో అర్హత గల ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొనే విధంగా మున్సిపల్ కమిషనర్ అలాగే ఆయా వార్డుల కౌన్సిలర్లు సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు ప్రజలకు పని చేస్తేనే అధికారులకు ప్రజా ప్రతినిధుల కైనా గుర్తింపు ఉంటుందని మరల ప్రజలు ఆశీర్వదిస్తారని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కౌన్సిలర్ కొలిపాక సంధ్య చిరంజీవి మత్స్య శాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య మేనేజర్ శివప్రసాద్ ఎంఏఈ సతీష్ వార్డు ప్రజలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధ పడుతున్న కుటుంబానికి ఆర్థికసాయం...!

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**




రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 30 (అక్షరం న్యూస్):

వేములవాడ మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపురానికి చెందిన పందుల శారద గత కొన్ని రోజుల నుండి బ్లడ్ సర్కులేషన్ సరిగా లేక కీళ్లవాతం వ్యాధితో బాధపడుతుంది. ఈమె భర్త రెండు సం.రాల క్రితం పక్షవాతం రావడంతో కాళ్లు చేతులు పడిపోయి పని చేయలేని స్థితిలో వున్నాడు. అప్పటి నుండి శారదనే ఇంటికి పెద్దదిక్కై మిషన్ కుట్టుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంది. ఈమెకు వారం రోజుల క్రితం కీళ్ల వ్యాధి రావడంతో వీరి కుటుంబ పోషణ భారమైంది. ఈమెకు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స జరుగుతుంది. ఇప్పటికే చాలా డబ్బులు మందులకు ఖర్చు అయినాయని, ఇంకా చాలా డబ్బులు మందులకు అవసరం అవుతాయి అని డాక్టర్లు తెలియజేయడంతో దిక్కుతోచని స్థితిలో వారి దగ్గరి బంధువులు ట్రస్టు వారిని సమాచారం అందించి మీకు తోచిన ఆర్థికసాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకోండి అని కోరడంతో ట్రస్టువారు వాట్సాప్ గ్రూపులలో మరియూ సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో దయార్ద్ర హృదయంతో దాతలు స్పందించి 11,100/- రూపాయలు విరాళాల రూపంలో అందించడంతో శనివారం రోజున శారద కుటుంబ సభ్యులకు చెక్కు అందజేయడం జరిగిందని, ఇంకా ఎవరైనా దాతలు విరాళాలు అందిస్తే వాటిని కూడా వీరి కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొంగళ్ల రవికుమార్, పొలాస రాజేందర్, పాత సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# హంసిని స్కూల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారికి వినతి...!





రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 30 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని హంసిని స్కూల్ పై చర్యలు తీసుకోవాలని శనివారం కౌన్సిలర్ నరాల శేఖర్ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ కు శనివారం ఫిర్యాదు చేశారు. తన కూతురు నరాల శాంభవి హంసిని స్కూల్ ఆరో తరగతి చదువుతున్నదని శనివారం వైట్ యూనిఫాం వేసుకురాలేదని అక్కడే ఉన్న టీచర్ క్లాస్ లోనికి వెళ్లకుండా బయట దాదాపు నాలుగు గంటల పాటు కింద కూర్చోబెట్టారని బాత్రూం వెళ్తానన్నా కూడా వెళ్ళనివ్వలేదని అన్నారు. నా కూతురు కాళ్లు నొప్పి పెడుతున్నాయని టీచర్ తో ఏడ్చుకుంటూ చెప్పినా కూడా వినిపించుకోకుండా చిన్నపిల్లలు అని కూడా చూడకుండా వ్యవహరించిన హంసిని డిజి స్కూల్ యాజమాన్యం ఇంటికి వచ్చిందని విషయం తెలుసుకున్న నా తండ్రి నరాల దేవయ్య స్కూల్ కు వెళ్లి అడగగా అక్కడ ఉన్న టీచర్ మాకు కరస్పాండెంట్ సార్ అలానే పనిష్మెంట్ ఇవ్వాలని మాకు చెప్పారని అందుకే మేము కింద కూర్చో పెట్టామని సమాధానం చెప్పిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇట్టి విషయమై హంసిని స్కూల్ పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని నరాల శాంభవి తల్లిదండ్రులు కోరారు.

# కేరళ మోడల్ స్కూల్స్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 30 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని సాయి నగర్ మరియు ఉప్పుగడ్డ వీధిలో గల కేరళ మోడల్ స్కూల్స్ లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలతో కూడిన గ్రీటింగ్స్ ఒకరికి ఒకరు పంచుకుంటూ, కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర సంబరాల్లో పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ రకాల గ్రీటింగ్స్ తయారు చేసి ప్రదర్శన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి సతీ మనోజ్ కుమార్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు, పాల్గొనడం జరిగింది. పాఠశాల యాజమాన్యం తల్లితండ్రులు మరియు శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాలం విలువైనది : ఓ యువత ! సద్వినియోగం చేసుకో....

**- జమాతే ఇస్లామి హింద్ రుద్రం పూర్, రామవరం శాఖా అధ్యక్షులు షేక్ అబ్దుల్ బాసిత్..**




భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/డిసెంబర్30/అక్షరం న్యూస్ :

కాలం చాలా విలువైనది అని, గడిచిన క్షణం తిరిగి రాదని, కాలాన్ని సద్వినియోగం చేసుకునే వారే జీవితం లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, యువత కాలాన్ని వ్యర్థం చేయరాదని జమాతే ఇస్లామి హింద్ రుద్రం పూర్, రామవరం శాఖా అధ్యక్షులు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. రాబోయే నూతన సంవత్సరాన్ని ఏదైనా మంచి పనితో ప్రారంభించాలి అని జాగృత పరుస్తూ, జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో "కాలం సాక్షిగా! కరిగి పోతుంది జీవితం " అన్న అంశంపై రామవరం, రుద్రం పూర్ కార్నర్ మీటింగ్ లు ఏర్పాటు చేసారు. ఇందులో ఆయన మాట్లాడుతూ, మానవ జీవితంలో కాలం చాలా విలువైనది అని, గడిచిపోయిన క్షణం తిరిగి రాదని, గడచిన సంవత్సరంలో మనం ఏమేమి చేయలేకపోయామో, ఎందుకు చేయలేక పోయామో పరిశీలిం చుకుని రాబోయే నూతన సంవత్సర లో వాటితో పాటు మరిన్ని విజయశిఖ రాలనుచేరుకునే ప్రణాలిక తయారు చేసుకోవాలి. మందు, విందులతో, చిందులు వేస్తూ, విచ్చల విడిగా ప్రవర్తించి ప్రాణాలు మీదకు తెచ్చుకో రాదని అన్నారు. ఏదైనా మంచి పనితో స్వాగతం పలకాలని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ మాజీద్ రబ్బానీ, ముహమ్మద్ షమీం, షేక్ ఆలం, కొంకటి కృష్ణ, ప్రకాష్, నజీర్, ఇమాం మజహర్, తదితరులు పాల్గొన్నారు



# కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

- రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీమతి రెమా రాజేశ్వరి ఐపిఎస్.,
- డిసెంబర్ 31 వేడుకలు శాంతియుత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలి.
- 31వ తేదీ రాత్రి 10 గంటలకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్.
- పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి బైండ్ ఓవర్ చేస్తాం.
- పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపియస్.,



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 30/అక్షరం న్యూస్:

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 వేడుకలు ప్రజలు ప్రశాంతవంతమైన,శాంతియుత వాతావరణం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా,ఇబ్బందులు కలగా కుండా ప్రమాదాలకు దూరంగా ఉంటూ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలు సూచనలు చేస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ రేమా రాజేశ్వరి ఐపీఎస్ ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుం డం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో ప్రమాదల నివారణకు, అక్రమ సిట్టింగులు, ఆరుబయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేదింపులకు గురి చేస్తూ,ఇబ్బందులను పెట్టే వారిపై ఎప్పుడికప్పుడు పర్యవేక్షణతో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు.

ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని,ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవడంతో పాటు,వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాల కు అనుమతి లేదని, అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని అన్నారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు ఆర్కెస్ట్రా,డి.జే లు, మైకులు ఉపయోగించడం, బాణసంచా నిషేధం.నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు అని సి పి హెచ్చరించారు.

మద్యం దుకాణాలు,వైన్ షాప్స్,బార్స్,రెస్టారెంట్స్ ప్రభుత్వ%శీ% అనుమతించిన సమయపాలన పాటించాలి. 31వ తేది రాత్రి 10 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తాము ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా మద్యం మత్తులో వేగంగా వాహనాలు నడపడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే అలాంటి వారిని అదుపులోకి తీసుకుని, వాహనం సీజ్ చేయడం, జరిమానా, లైసెన్స్ రద్దు చేయడం, బైయిండోవర్ లాంటి చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే కూడా చట్ట పరమైన చర్యలు తప్పవు. ముఖ్యంగా యువత పై ఏదైనా కేసు నమోదు ఐతే భవిషత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర దేశాలకు వెళ్ళుటకు వీసాలు లాంటివి ఇవ్వబడవు కావున యువత గమనించగలరు. మద్యానికి దూరంగా ఉండాలి తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త, పర్యవేక్షణ ఉండాలి. అందరు బాధ్యతయుతంగా వ్యవహరించాలి.వేడుకల్లో అపశృతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికెట్స్,మఫ్టీ టీమ్స్, ముఖ్యమైన కూడలిలలో సి సి కెమరాలు ఏర్పాటు లాంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలి.31 డిసెంబర్ కార్యక్రమాలు నిర్వహించే వాళ్ళు మరియు దుకాణా యజమనుదారులు ఫుడ్ మరియు డ్రింక్స్ కు వినియోగదారుల నుండి ఎక్కువగా వసూళ్ళు చేస్తూ ప్రజలను మోసం చేయరాదు.ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు,యువత శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా,కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ప్రజలకు సిపి సూచించారు.

# నూతన యేడాది వేడుకలు అందరూ సంతోషంగా జరుపుకోవాలి

- హద్దులు దాటితే కేసులు నమోదు చేస్తాం...
- ఆర్కేపి ఎస్ఐ బి.రాజశేఖర్




మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు30, (అక్షరం న్యూస్): 1 జనవరి 2004 యొక్క నూతన సంవత్సరానికి సంబంధించిన వేడుకలు హద్దులు దాటి ప్రవర్తించకుండా అందరూ కూడా సంతోషంగా జరుపుకోవాలని శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.రాజశేఖర్ తెలిపారు.ఆ క్రమంలో చూస్తే..రామగుండం పోలీస్ కమీషనర్ రెమా.రాజేశ్వరి ఆదేశాలు మేరకు ఈ ఏడాది చివరి దినమైన డిసెంబరు31న జరిగే వేడుకలలొ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.దాంతో వాహనదారులు వాళ్లయొక్క సొంత ఇంటివద్దనే కుటుంబ స్వభ్యులతో ఆనందంగా ఆ వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు.అలాగే ప్రభుత్వం వాహన చాలన్ల విషయంలో ఇచ్చిన రాయితీలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై తెలిపారు.

### డిసెంబరు-31న జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

డిసెంబర్ 31న రాత్రి సమయంలో మహిళలు,పిల్లలు త్వరగా ఇళ్లల్లకు చేరుకోవాలని ఎస్సై తెలిపారు.అదేవిధంగా ఆ రాత్రి పూట అసలు బయటతిరగవద్దని ఎవరైనా కూడా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే100కి కాల్ చేసి చెప్పాలని వెల్లడించారు.మద్యం సేవించి వాహనాలు నడుపరాదని ఆ విధంగా డ్రైవింగ్ చేస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ లు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వేగంతో వాహనాలు నడుపరాదని హెల్మెట్ తప్పకుండా ధరించాలని గుర్తు చేశారు.మైనర్ యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న దృష్ట్యా తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వకూడదని ఆ వాహనాలు పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడపకూడదని అది ప్రాణాలకే ప్రమాదంగా ఉంటుందని వివరించారు.గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం వాహనాలతో ర్యాలిగా వెళ్లడం చేయకూడదని తెలిపారు.అంతేకాకుండా రోడ్లపై కేకులు కట్ చేయడం,టపాసులు పేల్చడం వంటివి చేయరాదని డీజే లు నిషేధించడం జరిగిందని ఆ నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వాడినట్లయితే వాటిని సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అంతేకాకుండా ఇండ్లల్లో వేడుకలు నిర్వహించుకునే వాళ్లు కూడా పక్కవారికి ఇబ్బంది కలిగించకూడదని రాత్రి సమయాల్లో త్రిబుల్ రైడింగ్ ,సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడుపుతూ శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే ఆ వాహనాలు సీజ్ చేస్తామన్నారు.ఒంటిగంట తరువాత,అనవసరంగా బయట వాహనాల మీద తిరిగితే ఆ వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని బహిరంగ ప్రదేశాల్లో,ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఆ నేపద్యంలో పోలీస్శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు,సంపూర్ణమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# ప్రజాపాలన మూడవ రోజు లబ్ధిదారుల నుండి 33,558 దరఖాస్తులు స్వీకరణ

- ఆదివారం, సోమవారం ప్రభుత్వ సెలవులు ..
- జనవరి 2వ తేదీన గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు...
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల..



భద్రాద్రికొత్త గూడెంజిల్లా/కొత్తగూడెం /డిసెంబర్30/ అక్షరంన్యూస్ :

ప్రజాపాలన మూడవ రోజు 64 గ్రామ పంచాయతీల్లోను, 23 మున్సిపల్ వార్డులలో నిర్వహించి 41124 గృహాల లబ్ధిదారుల నుండి 33,558 దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన వస్తున్నదని చెప్పారు. ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని చెప్పారు. గ్రామసభలు సజావుగా, సక్రమంగా నిర్వహించుటకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారుల ద్వారా పర్యవేక్షణ చేపిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన ప్రారంభమైన ప్రజాపాలన 481 గ్రామపంచాయతీలు, 4 మున్సిపాలిటీలలో జరుగుతున్నట్లు చెప్పారు. 31, జనవరి 1 ప్రభుత్వ సెలవులు అనంతరం 2వ తేదీన గ్రామసభలకు రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని యంత్రాంగాన్ని ఆదేశించామని చెప్పారు. ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ ద్వారా అర్హులైన పేదలకు ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామసభల్లో స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు బాధ్యతగా రసీదు అందజేయడంతో పాటు ప్రత్యేకంగా రిజిస్టర్ లో నమోదులు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజు రెండు షిఫ్టులలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ సెలవుల తదుపరి జనవరి 2వ తేదీన గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయని ఆమె చెప్పారు.



## కోర్టు ఉద్యోగులకు ఘన సన్మానం...!

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 30 (అక్షరం న్యూస్):

వేములవాడ కోర్టులో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులను శనివారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెంటరాజు ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా సన్మానించడం జరిగింది. సీనియర్ సివిల్ కోర్ట్ సూపరిండెంట్ పురుషోత్తంకు ప్రమోషన్ వచ్చి నేడు రిలీవ్ అవుతున్న సందర్భంగా అదే విధంగా జూనియర్ సివిల్ కోర్ట్ సూపరిండెంట్ అంజయ్య కు ప్రమోషన్ రావడం పట్ల అధ్యక్షులు వెంట రాజు శాలువా కప్పి, సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ కోర్ట్ న్యాయమూర్తి సట్టు రవీందర్, ఏపీపీ పెద్ది విక్రాంత్, ఏజీపీ గుడిసె సదానందం సీనియర్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమల గౌడ్ ,నాగుల సత్యనారాయణ, నగుబోతు విష్ణుకుమార్, పొత్తూరు అనిల్ కుమార్, నక్క దివాకర్, పర్లపల్లి అంజయ్య, నేదురి అభిలాష్, బొడ్డు ప్రశాంత్ కుమార్, పిల్లి మధు, బొజ్జ మహేందర్, గంగరాజు, దేవయ్య, శ్రీధర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

## మొన్న వినతి పత్రం.. నేడు తీర్మానం....!



**ఫలించిన విలీన గ్రామాల కౌన్సిలర్ల స్వప్నం...**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 30 (అక్షరం న్యూస్):

విలీన గ్రామాలను గ్రామపంచాయతీగా ప్రకటించాలి అని కొన్ని రోజుల క్రితం వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్ లువేములవాడ మున్సిపల్ లో విలీనమైన కొనయపల్లి, శాత్రాజ్ పల్లి, అయ్యోరుపల్లి, నాంపల్లి, తిప్పాపూర్ గ్రామలను, గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలని కోరుతు గతంలో అయా కౌన్సిలర్స్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధుతో కలసి మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి తో ఇన్చార్జి కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. వెంటనే మున్సిపల్ లో తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని వారు డిమాండ్ చేశారు. శనివారం రోజున జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. అధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేశారు..ఈ సందర్భంగా వేములవాడ 6 వ కౌన్సిలర్ నీలం కల్యాణి-శేఖర్ మాట్లాడుతూ...అడగగానే వెంటనే తీర్మానం చేసిన గౌరవ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి కి మరియు పట్టణ కౌన్సిలర్స్ కి విలీన గ్రామాల కౌన్సిలర్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నీలం కల్యాణి- శేఖర్, నిమ్మశెట్టి విజయ్, వాంగల దివ్య- శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

## రామ లక్ష్మణ పల్లి లోఅయోధ్య రామ మందిర అక్షింతలు ఘనంగా ఊరేగింపు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-30(అక్షరం న్యూస్)

అయోధ్య రామ మందిర ప్రాణప్రతిష్ట సందర్భంగా శనివారం అయోధ్య రామమందిరం నుండి వచ్చిన కలశం అక్షింతల ను ముస్తాబాద్ మండలం రామ లక్ష్మణ పల్లి గ్రామంలో శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాటికి పూజలు చేసి, గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి పూజలు చేశారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు.ముస్తాబాద్ హనుమాన్ ఆలయం నుండి రామలక్ష్మి పల్లి ఊరు మొత్తం ఊరేగింపు చేయడం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధమ్మ రవీందర్ రెడ్డి ఉప సర్పంచ్ గూడరాజు గుడి చేర్మెన్ ధమ్మ భగవంతరెడ్డి గ్రామ ప్రజలు గుడి కమిటీ సభ్యులు ఎల్లయ్య, రాం రెడ్డి, బాల్ రెడ్డి, సతీష్ క్రాంతి, మహేందర్, రాజయ్య, బుచ్చిరెడ్డి గూడ శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మృతురాలి శవాన్ని వెలికితీసి పోస్టుమార్టం చేసిన అధికారులు



నల్గొండ /అడవిదేవులపల్లి/ డిసెంబర్ 30/ అక్షరం టౌన్ న్యూస్:

అడవిదేవులపల్లి మండలం బాల్నేపల్లి గ్రామానికి చెందిన బత్తుల మాధవి అను ఫిర్యాదిరాలు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు లో తెలిపిన విషయాలు తన కూతురు వర్షిత వయసు.20 సంవత్సరాలు ను అదే గ్రామానికి చెందిన మర్రి లక్ష్మయ్య తో సుమారు 9 నెలల క్రితం వివాహం జరిపించినారు. మృతురాలు తన భర్త లక్ష్మయ్యతో కలిసి నానక్ రామ్ గూడా లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. తేదీ.26.12.2023 రోజున రాత్రి సమయములో మృతురాలు తాను అద్దె ఉంటున్న ఇంట్లో అనుమానస్పదంగా ఉరి వేసుకొని చనిపోగా మృతురాలి కుటుంబ సభ్యులు మృతురాలి శవాన్ని బాల్నేపల్లి గ్రామానికి తీసుకొచ్చి వారి వ్యవసాయ భూమిలో ఖననం చేసినారు. తన కూతురి మరణం పై అనుమానం ఉన్నదని ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయనైనది. కేసు దర్యాప్తులో భాగంగా శనివారం నాడు మిర్యాలగూడ రూరల్ సి. ఐ, యం. సత్యనారాయణ పర్యవేక్షణలో యస్. ఐ హరిబాబు ఆధ్వర్యంలో అడవిదేవులపల్లి తహసీల్దార్ సురేష్ కుమారు మృతురాలి శవాన్ని వెలికి తీసి పంచనామా జరుపగా నల్గొండ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ కృష్ణమూర్తి మరియు వారి సిబ్బంది మృతురాలి శవానికి పోస్టుమార్ధమ్ జరిపినారు



## ప్రజల వద్దకే ప్రభుత్వం వస్తుంది సమస్యలను పరిష్కరిస్తుంది...!

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 30 (అక్షరం న్యూస్):
పరిపాలనను ప్రజల వద్దకు చేర్చాలనేది మా ప్రభుత్వ లక్ష్యం అందుకే ప్రజల వద్దకే ప్రభుత్వం వెళుతుందిని,సమస్యలను పరిష్కరిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వీర్నపల్లి మండలం లాల్ సింగ్ తండా లో,ఎల్లారెడ్డి పేట మండలం సింగారం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, ప్రజామోదంతో ప్రభుత్వం ఏర్పాటు కాగానే రెండు హామీలను అమలు చేశామని చెప్పారు. మిగిలిన గ్యారంటీలను కూడా అమలు చేయడానికే ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ ప్రజా పాలన కార్యక్రమం గురువారం నుంచి జనవరి 6 వరకు జరుగుతాయని, అన్ని గ్రామాలు, పట్టణాల్లో వార్డుల వారీగా సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారని చెప్పారు.అర్హులైన లబ్ధిదారులందరికీ న్యాయం చేస్తామని నిస్సహాయులకు చేయూత అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు.ప్రజలు నమ్మకంతో మాకు అవకాశం ఇచ్చారనీ,ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటామని, ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలనీ కోరారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు హామీని నెరవేర్చామని చెప్పారు.100 రోజుల్లో అర్హులకు 6 గ్యారంటీ లు అమలు చేస్తామన్నారు..చాలా వరకు పోడు భూముల సమస్యలు ఉన్నాయని,

అర్హులకు పోడు భూమి పట్టాలు మంజూరు చేస్తాం...సిరిసిల్ల జిల్లా అభివృద్ధిపై ప్రజలు ప్రభుత్వం మరింది అభివృద్ధి లో వెనకబడుతుందని అపోహలు పెట్టుకోకూడదని, జిల్లా పరిధిలో అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు..

# మేము పాలకులం కాదు సేవకులం

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జీ కేకే మహేందర్ రెడ్డి**

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్–30(అక్షరం న్యూస్)

మేము పాలకులం కాదు సేవకులం రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు.ప్రజా పాలనలో భాగంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో గూడెం గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం ను పరిశీలించారు. సందర్భంగా ప్రజలు దరఖాస్తు చేసుకునే దానిపై వారిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్నికల సందర్భంగా ప్రజలకు ఏదైతే ఆరు గ్యారెంటీలు ప్రకటించారో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలని పేద ప్రజల అవసర నిమిత్తం సోనియా గాంధీ ఆవిష్కరించిన ఆరు గ్యారెంటీ లను సోనియా గాంధీ పుట్టిన రోజు నాడు ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందని ఒకటి మహాలక్ష్మి పథకం కింద మహిళలందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం, రెండవది పేదవాడి ఆరోగ్యం గా ఉండాలని, అనారోగ్యంతో ఉంటే వారిని ఆదుకోవడానికి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల పథకం అమలు చేశారన్నారు. మేము పాలకూలం కాదు మేము సేవకులమని ,ప్రజల వద్దకే పరిపాలన, అధికారులని అన్నారు. ఏవైతే ప్రజలకు అవసరాలు ఉన్నాయో వాటిని తీర్చడానికి ఎటువంటి ప్రయాణ భారం లేకుండా వారి వారి గ్రామాల్లో ఉచిత దరఖాస్తు అందజేసి 90 రోజుల్లో ఆరు గ్యారెంటీలను ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 28వ తారీఖున ప్రారంభించింది అన్నారు. ఎలాంటి అపోహాలకు తావు లేకుండా ఆరు గ్యారంటీలను తీర్చేందుకు కంకణం ను కాంగ్రెస్ పార్టీ కట్టుకుందన్నారు ప్రతి ఇంటికి ఈ పథకానికి చేరవేస్తుందని గ్రామ, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సమస్యలపై స్పందించి వారికి చేదోడు వాదోడుగా ఉండాలన్నారు.



కొంతమంది అధికారం కోల్పోయిన పార్టీ శాపనార్థాలు మొదలుపెట్టారని, అబద్ధాల ప్రచారం చేయడంలో ముందున్నారని ఎద్దేవా చేశారు.బీ ఆర్ ఎస్ 10 సంవత్సరాల పరిపాలనలో ప్రజలు సమస్యల వలయంలో ఉన్నారని, ప్రజాపాలనలో ప్రజలు ఇస్తున్న దరఖాస్తులే దీనికి నిదర్శనం అన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి పేదవాడి బతుకులు బాగుపడ్డట్టు చరిత్ర లేదని అందరికీ రేషన్, ఇండ్లు, గ్యాస్, పెన్షన్ లాంటివి అందజేయలేదని, పది సంవత్సరాల పరిపాలనలో అభివృద్ధి లేదని,తేటతెల్లం అయింది అన్నారు. ప్రజలను సమస్యల వలయంలో నెట్టి కేవలం అధికార దాహం కోసం అవినీతికి పాల్పడి దోచుకున్నారన్నారని తప్ప, ప్రజలకు పంచాలని ఆలోచన రాలేదన్నారు. అధికారం కావాలి అందిన కాడికి దోచుకోవాలనే నినాదంతో నేడు తెలంగాణ ప్రజలను అప్పుల ఊబిలో నెట్టి వెళ్లారన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఒక్కొక్క అవినీతి బయటకు వస్తుందని అన్నారు .మూడవ తారీఖున అధికారంలోకి వస్తామని 22 ల్యాండ్ క్రూజర్స్ కొనుగోలు చేసి దాచారన్నారు. మీసాలకు సంపెంగ నూనె అన్న చందంగా రాష్ట్రాన్ని అప్పుల నెట్టి ఒక్కొక్క ల్యాండ్ క్రూజర్ మూడు కోట్ల నుండి మూడున్నర కోట్లు వెచ్చించి కొనుగోలు చేసింది అని వారి అధికార దర్పం బయటపడింది అన్నారు. బీ ఆర్ ఎస్ పాలనలో చేసిన అవినీతిని బయట పెట్టడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని,ఇ ప్పటికైనా చిల్లర పనులు మానుకోవాలని అన్నారు.అధికారంలోకి వచ్చి పదిహేను రోజులు కూడా కాలేదని, ప్రభుత్వం కూల్చివేయలని కుట్రలు చేస్తున్నారని, మూడు నెలల్లో,మరో ఆరు నెలల్లో ప్రభుత్వం పడిపోతుంది అని శాపనార్థాలు పెడుతున్నారు అన్నారు. ప్రజలు మాతోనే ఉన్నారు కాబట్టి ప్రజల మమ్ములను గెలిపించారాని, నిజమైన పరిపాలన మీరు చేయకపోవడం వల్లే అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొనుగోలు చేసినప్పటికీ కూడా ప్రజలు మాకు పట్టం కట్టారని అన్నారు.నెనుమూడు సార్లు ఓడిపోయినా సరే ప్రజల పక్షాన్ని నిలుస్తా అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సడిమెల బాలయ్య, తెర్లుమద్ది గ్రామ శాఖ మామిండ్ల శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఉచిడి బాల్ రెడ్డి అన్నం శ్రీధర్ రెడ్డి మదాసు అనిల్ సారుగు రాకేశ్ పోతరం నవీన్ తాడెపు కోమురయ్య ఎల్లగౌడ్ పుట్ట శ్రీను రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

- **హద్దులు మీరి ప్రవర్తించకుండా ఉందాం పెద్దపల్లి ఏసీపి ఎడ్ల మహేష్**



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 30 అక్షరం న్యూస్
డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పెద్దపల్లి డివిజన్ పరిధిలోని పట్టణాల్లో మండల కేంద్రాల్లో గ్రామాల్లో పెట్రోలింగ్ డ్రంక్ డ్రైవ్ లు ముమ్మరంగా నిర్వహిచండం జరుగుతుందని కావున ఈ వేడుకలను ప్రతి ఒక్కరు నూతన సంవత్సర వేడుకలను తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి వద్దే ఆనందంగా గడుపుకోవాలని పెద్దపల్లి ఏసీపి ఎ.మహేష్ తెలిపారు డిసెంబర్ 31నాడు రాత్రి తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించి భద్రత ప్రమాద నష్టనివారణ దృష్ట్యా పోలీసు వారు చేయు సూచనలు మహిళలు పిల్లలు త్వరగా ఇళ్లల్లకు చేరుకోవాలని రాత్రి పూట బయట తిరిగి అవస్థలు పడకండి అని సూచించారు ఎవరన్న అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100 కి కాల్ చేసి చెప్పండి మద్యం సేవించి వాహనాలు నడిప రాదని తెలిపారు అలా నడిపే వ్యక్తుల గురించి డివిజన్ వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున అధిక వేగంతో వాహనాలు నడుపరాదని హెల్మెట్ లేకుండా వాహనాలు నడుప కూడదని మైనర్ యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగవచ్చు అని కావున తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వరాదని పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు అధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదు అది మీ ప్రాణాలకే ప్రమాదమాని గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం మరియు వాహనాలతో ర్యాలిగా వెళ్లడం చేయరాదు అన్నారు రోడ్లపై కేకులు కట్ చేయడం టపాసులు పేల్చడం వంటివి చేయకూడదని డీజేలు నిషేధించడం జరిగిందని అన్నారు నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వాడినట్లు అయితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఇండ్లల్లో వేడుకలు నిర్వహించుకునే వారు పక్కవారికి ఇబ్బంది కలిగించ కూడదు అన్నారు రాత్రి సమయాల్లో త్రిబుల్ రైడింగ్ సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడుపుతూ శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు ఒంటిగంట తరువాత అనవసరంగా బయట వాహనాల మీద తిరిగితే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని బహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు పోలీస్ శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు సంపూర్ణమైన సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు పెద్దపల్లి ఏసీపీ ఎ.మహేష్




## పదవి విరమణ పొందుతున్న వారిని సన్మానించిన జీఎం చింతల శ్రీనివాస్

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ డిసెంబర్ 31/ అక్షరం న్యూస్**

రామగుండం ఏరియా 1 జీఎం కార్యాలయం ఆడిట్ డిపార్ట్ మెంట్ నందు పని చేసి ఈ రోజు పదవి విరమణ పొందుతున్న నాగమల్ల శివ ప్రసాద్ (జూనియర్ అకౌంటెంట్) ని రామగుండం ఏరియా –1 జీఎం కార్యలయం నందు జీఎం చింతల శ్రీనివాస్ చేతుల మిధుగా పూలమాలలు మరియు శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన పనులను కొనియాడారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్నలను పొందారని, పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.జిఎం పర్సనల్ సి.హెచ్.లక్ష్మి నారాయణ, డీజీఎం ఆడిట్ రాజం, సి.ఎం.ఓ.ఐ ప్రతినిది కట్ట శ్రీధర్, ఎ.ఐ.టి.యు.సి ప్రతినిది రాజు, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, హనుమత రావు జీఎం ఆఫీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## "నూతన సంవత్సర వేడుకల్లో శృతి మించి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు"

**నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.30/ అక్షరం టౌన్ న్యూస్‌బీ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్బంగా జిల్లా పరిధిలోని స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్,టాస్క్‌ఫోర్స్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని అన్నారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని సూచించారు. ట్రాఫిక్ నకు అంతరాయం కలిగించే విధంగా సామాన్య ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి సంవత్సరం నూతన సంవత్సర వేడుకలలో మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ఎంతో మంది తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోవడం, తమ అవయవాలను కోల్పోయి విగత జీవులుగా మారుతున్నారని, ఎవరైనా మత్తు పదార్థాలను వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా ఈ వేడుకల సమయంలో యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు.అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే విధంగా వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని తెలిపారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని అన్నారు. అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడతాయని వివరించారు. పోలీసు వారు విధించే అంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని అన్నారు. ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోష కరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## మరణించినా లోకాన్ని చూడడం గొప్ప వరం..!

- **నేత్రదాత దుర్గయ్యకు ఘననివాళులు**
- **కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం**

గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ డిసెంబర్ 31/ అక్షరం న్యూస్
మనం మరణించినా.. ఈ లోకాన్ని మరో ఇద్దరి దేహం నుంచి మన నేత్రాలతో చూసే అవకాశం లభించడం గొప్ప వరమని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు యోగేశ్, కే.ఎస్.వాసు, పాస్టర్ జోసెఫ్ జాయ్ అన్నారు. రామగుండంలోని హనుమాన్ నగర్ కు చెందిన మున్సిపల్ కార్మికుడు సంపంగి దుర్గయ్య ఇటీవల మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు ఐ బ్యాంక్ కు దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ సంయుక్తంగా నేత్రదాత దుర్గయ్య సంస్మరణ సభను రామగుండంలోని వారి నివాసంలో నిర్వహించారు. నేత్రదాత దుర్గయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా



నేత్రదాత కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రాన్ని పాస్టర్ జోసెఫ్ జాయ్ చేతుల మీదుగా అందజేశారు. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను పాస్టర్, సుదశయ ఫౌండేషన్ ప్రతినిధులు యోగేష్, వాసు అభినందించారు. నేత్రదానం, అవయవ దానం, శరీర దానం ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలోనేత్రదాత భార్య శంకరమ్మ, కొడుకులు, కోడళ్లు సదానందం–తబితా, విజయ్–శ్రావణి, సిద్ధు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు యోగేష్, వాసు, బంక నారాయణ, డప్పు శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# విద్య కాషాయీకరణ, కార్పొరేటీకరణను అడ్డుకోవాలి

- **2020 జాతీయ నూతన విద్యా విధానం పాలసీని రద్దు చేయాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి : ఫహీమ్ దాదా**
- **ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన**

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.30/ అక్షరం టౌన్ న్యూస్‌బీ జాతీయ నూతన విద్యా విధానం 2020 ను రద్దు చేయాలని వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఈ యొక్క పాలసీని తిరస్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.ఫహీమ్ దాదా పాల్గొని మాట్లాడుతూ దేశంలో నూతన విద్యా విధానం పేరుతో 2020 న్యూ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకువచ్చి విద్యను కాషాయీకరణ గమార్చే ప్రయత్నం చేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇలాంటి చట్టాలు విద్యా హక్కులకు భంగం కలిగిస్తుందని ,దేశంలో 80% విద్య కార్పొరేట్ వ్యక్తుల ఆధీనంలో ఉందని,మిగతా 20 శాతం విద్య మాత్రమే పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ విద్యలో భాగమై ఉందని ,కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ వల్ల నాలుగో తరగతి నుండి సిలబస్ మార్పులు చేసి ఆర్ఎస్ఎస్ భావజాలంతో పాఠ్యాంశాలు నింపే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యను కాషాయకరణంగా మార్చే ప్రయత్నం చేస్తుందని న్యూ ఎడ్యుకేషన్ పాలసీ వల్ల పేద అట్టడుగు విద్యార్థులు విద్యా హక్కులు కోల్పోవడం జరుగుతుందని, అందుకే ఏఐఎస్ఎఫ్ దేశవ్యాప్తంగా తీసుకున్న నిర్ణయం లో భాగంగా విద్యార్థులకు కావాల్సింది శాస్త్రీయ విద్యా విధానం మే గానీ మీ కాషాయీకరణ విద్య అవసరం లేదని అందుకే జనవరి 12 ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘాలతో ఢిల్లీ లో పార్లమెంట్ మార్చును కూడా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ గౌడ్, కొత్తగూడెం డివిజన్ నాయకులు రణధీర్, హేమంత్ , విజయ్ కాంత్, శివ, ప్రణీత్, హేమలత ,సంధ్య, పూజ, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు




కరీంనగర్/చిగురుమామిడి /(అక్షరం న్యూస్) డిసెంబర్ 29

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామం లోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అప్పాల సమ్మయ్య, ప్రధానోపాధ్యాయులు కున సంపత్, ఉపాధ్యాయులు కున రమ్య, శైలజ, మైఖేల్, సమత,రూప, మంజుల, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గంగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**మంచిర్యాల జిల్లా ప్రధానన్యాయమూర్తి బోయ శ్రీనివాసు**




మంచిర్యాలబ్యూరో,డిసెంబరు30 (అక్షరం న్యూస్): రాజీ మార్గమే రాజమార్గంగా పరిగణిస్తూ లోక్ అదాలత్ లో సంబంధిత కోర్టు కేసులను పరిష్కరించుకోవాలని మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసు అన్నారు.ఆ క్రమంలో చూస్తే..తెలంగాణ స్టేట్ లెవెల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాలు ప్రకారం శనివారం మంచిర్యాల జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.ఆ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ..న్యాయస్థానంలో పెండింగ్లో ఉన్న రాజీకి తగిన ఆ కేసులను సత్వరమే తగిన విధంగా న్యాయపరిష్కారం కోసం ఇరువర్గాలు తప్పకుండా రాజీకుదుర్చుకోవాలని గుర్తు చేశారు.దాంతో ఆ కేసుల నుంచి విముక్తి పొందాలని వెల్లడించారు.ఆ లోక్ అదాలత్ లో ఆరోజు మొత్తంగా 13వేల కేసులను పరిష్కరించారు.అలాగే18 బ్యాంకు కేసులతో దాదాపు 5162026 రూపాయలను సైతం రికవరీ చేసినట్లు ప్రకటించారు.ఆ కార్యక్రమంలో సెక్రటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అర్పిత మారం రెడ్డి,బార్ అసోసియేషన్ సభ్యులు,న్యాయవాదులు పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర వివిధ టెండర్లకు వేలం బహిరంగ పాట...

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 30/అక్షరం న్యూస్:

శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర జనగామ గోదావరిఖని లో 2023 -24 సంవత్సరమునకు సంబంధించి తేదీ 29- 12-2023 రోజున వివిధ టెండర్ కం బహిరంగ వేళములు నిర్వహించగా ఈ క్రింది విధముగా హెచ్చు పాటలు వచ్చినవి ,1)టెంకాయ బెల్లం అమ్ముకొని హక్కు 1,73,000/- 2)దుకాణముల సముదాయము 3,86,000/- 3)లడ్డు ప్రసాదం విక్రయించుకుని హక్కు 1,40,000/- 4)కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొని హక్కు 85,000/- 5)శీతల పానీయాలు 10000/- 6)పుట్నాలు పేలాలు 10,100/- 7)పార్కింగ్ 65,000/- 8)అమ్మవారి మొక్కుబడి బియ్యము బట్టలు 1,65,000 /- హెచ్చుబాటలుగా వచ్చినవి తల్లి ఆరాధన మరియు తలనీలాలు హెచ్చు పాటలు రానందున వాయిదా వేసి రెండవసారి పెట్టుటకు నిర్ణయించడమైనది ఇట్టి బహిరంగ వేలంలో దేవదాయ శాఖ పరిశీలకులు ఆర్.సుజాత,పెద్దపల్లి డివిజన్,కార్యనిర్వాణా అధికారి,జాతర చైర్మన్ ధర్మకర్తలు కమిటీ సభ్యులు సమక్షంలో నిర్వహించారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- **శృతి మించి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు...**
- **నూతన సంవత్సర వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలి...**
- **డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుంది...,**
- **ఎస్పీ డా.వినీత్.జి ...**



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం /డిసెంబర్30 /అక్షరంన్యూస్ :

నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డా.వినీత్.జి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పరిధిలోని స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్,టాస్క్‌ఫోర్స్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని అన్నారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని సూచించారు. ట్రాఫిక్ నకు అంతరాయం కలిగించే విధంగా సామాన్య ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ప్రతి సంవత్సరం నూతన సంవత్సర వేడుకలలో మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ఎంతో మంది తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోవడం,తమ అవయవాలను కోల్పోయి విగత జీవులుగా మారుతున్నారని, మరికొంతమంది ఎవరైనా మత్తు పదార్థాలను వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ప్రధానంగా ఈ వేడుకల సమయంలో యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పోలీసులకు పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు.అలాగే వేగంగా వాహనాలు నడపడం,రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే విధంగా వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని తెలిపారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని అన్నారు. అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడతాయని వివరించారు. పోలీసు వారు విధించే ఆంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని అన్నారు. ఈ వేడుకలను ప్రజలు,యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణం లో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వేములవాడ మున్సిపల్ లో సాధారణ సమావేశం...!

**సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**






రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 30 (అక్షరం న్యూస్):

నూతన శాసనసభ్యులుగా ప్రభుత్వ విప్ గా ఎన్నికై మున్సిపల్ సాధారణ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆది శ్రీనివాస్ కి పూల మొక్క అందించి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి మరియు పాలకవర్గ సభ్యులు అనంతరం సమావేశంలో భాగంగా ఎజెండాలో పొందుపరిచిన అంశాలను పాలకవర్గ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులతో చర్చించి అన్ని అంశాలను ఆమోదం చేయనైనది అని మున్సిపల్ చైర్ పర్సన్ తెలియజేశారు టేబుల్ ఎజెండా గా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల దక్షిణ కాశీ ప్రసిద్ధి చెందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి ఎక్కువ సంఖ్యలో భక్తులు రావడం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా బస్సుల సంఖ్య ను మరింత పెంచాలని మరియు గ్యారంటీలలో భాగంగా గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఫ్రీ విద్యుత్ అని ప్రకటించడంతో అద్దె ఇంట్లో నివసిస్తున్న ప్రజలకు కూడ 200 యూనిట్ల వరకు ఫ్రీగా అందించాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి విన్నవించారు వేములవాడ పట్టణ సమగ్ర అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం తరపున ఎమ్మెల్యే కి సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఇంచార్జ్ కమిషనర్ మహేష్, డి ఇ. తిరుపతి, ఏ ఈ. నరసింహస్వామి, పాలకవర్గ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆగిన సలాక తరలింపు -రికవరి ఏది..?

- **తరలించిన సలాక ను రికవరీ చేయలేని అధికారులులి**
- **ఎవరెవరికి ఎంత వాటాలు స్థానికుల గుసగుసలులి**

రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ డిసెంబర్30 (అక్షరం న్యూస్)లి

గంభీరావుపేట లింగన్నపేట మార్గమధ్యలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తుండగా పాత బ్రిడ్జి తొలగిస్తూ సలాకను అక్రమంగా తరలిస్తున్న విషయం విధితమే వార్త కథనాలతో ఆగిన సలాక కానీ తీసుకెళ్లిన సలాకును తీసుకు రాకపోవడం లో అధికారులు తప్పిదమ? పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు:ఎవరెవరికి ఎంత వాటాలు ముటాయని గుసగుసలు తరలించినసలాకను రికవరీ చేయించి, పాత బ్రిడ్జి కి సంబందించిన ప్రతి వస్తువు బహిరంగ వేలం వేసి ప్రజాధనాన్ని గ్రామపంచాయతీకి అప్పగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని. పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## గంభీరావుపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- **నూతన సంవత్సర వేడుకలు ఇంటికే పరిమితం కావాలి..**
- **గంభీరావుపేట ఎస్సై మహేష్**




రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/డిసెంబర్ 30 (అక్షరం న్యూస్) డిసెంబర్ 31 సందర్భంగా గంభీరావుపేట మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బి మహేష్ తెలిపారు. డిసెంబర్ 31 రోజు సాయంత్రం నుండి మండలంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయడం జరుగుతుందని,డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరకిన వారి బైక్ లను సీజ్ చేయడం జరుగుతుందని మైనర్స్ కి బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగవచ్చు కావున తల్లిదండ్రులు మైనర్ పిల్లలకి బైకులు ఇవ్వరాదని,పట్టుబడితే మైనర్లకు బైక్ లు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా యువత బైక్ లపై ట్రిపుల్ రైడింగ్ రాష్ డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడకూడదని తెలియజేశారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షింస్తూ మండల ప్రజలందరికీ పోలీస్ శాఖ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలకు పారదర్శక పాలన అందిస్తాం

**జడ్పీటీసీ గీకురు రవీందర్**



కరీంనగర్/ చిగురుమామిడి/డిసెంబర్ 30, అక్షరం న్యూస్‌బీ

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందిస్తుందని స్థానిక జడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. చిగురుమామిడి మండలంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు కేంద్రాలను స్థానిక జడ్పిటిసి సభ్యులు రవీందర్ పరిశీలించారు. చిన్న ముల్కనూర్ గ్రామములో గ్రామ సభ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అభయహస్తం పేరున ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తారన్నారు. ప్రభుత్వం బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిస్పక్షపాతంగా, పారదర్శకంగా చిత్త శుద్ధితో పనిజేస్తుందన్నారు. ఈనెల 28 నుండి వచ్చేనెల 6 తారీకు వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. హుస్నాబాద్ శాసనసభ్యులు, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో పైరవీలకు తావు లేకుండా, సామాన్యులకు సైతం సంక్షేమ ఫలాలు అందే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాథా నీయాల్,ఎంపీడీవో మామిడాల నరసయ్య, తాసిల్దార్ ఇప్ప నరేందర్, మండల వ్యవసాయ అధికారి రంజిత్ రెడ్డి, ఎంపీ ఓ శ్రావణ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, సర్పంచులు వెంకటరమణ రెడ్డి, ఎంపీటీసీ పెసరి జమున,నాయకులు చిటుమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్, పూల లచ్చిరెడ్డి , వేణు తదితరులు పాల్గొన్నారు.

# “మనిషి మనుగడకు విద్యుత్‌కు విడదీయరాని సంబంధం ఉంది”

- అప్పులు, బకాయిలతో విద్యుత్ రంగం పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయింది
- మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల పాలు చేసింది
- కేవలం తొమ్మిదిన్నర సంవత్సరాల్లోనే విద్యుత్‌రంగం 81,516 కోట్లు రూపాయల అప్పు
- బిటిపిఎస్ విద్యుత్ ప్లాంటును సందర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి : మల్లు భట్టి విక్రమార్క









భద్రాద్రి జిల్లా/మణుగూరు /డిసెంబర్ 30/ అక్షరం న్యూస్‌బీ మనిషి మనుగడకు విద్యుత్‌తో విడదీయరాని సంబంధం ఏర్పడిందని, లోతుగా అధ్యయనం చేస్తూ సమస్యలను అధిగమించి సమాజానికి మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. శనివారం హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా మణుగూరు జూనియర్ కళాశాలకు ఉదయం 11 గం లకు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి బిటిపిఎస్ విద్యుత్ ప్లాంటును సందర్శించి పరిశీలించారు . అనంతరం విద్యుత్‌శాఖ ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిబద్ధతో ప్రణాళికా బద్దంగా ముందుచూపుతో అడుగులు వేయాల్సిన అవసరం ఉందని , క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులు పరిశీలిస్తూ వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే గత ప్రభుత్వం చేసిన అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా శ్వేతపత్రం విడుదుల చేసినట్లు వివరించారు. ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పులు, బకాయిలతో విద్యుత్ రంగం పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగ, పౌర సమాజ లక్ష్యాలను సాధించడానికి నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నామని , పర్యావరణ సమస్య రాకుండా సూపర్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాల్సి ఉండగా సబ్ క్రిటికల్ సాంకేతికతను వినియోగించడం వల్ల రా మెటీరియల్ ధరలు పెరగడంతో పాటు పర్యావరణ సమస్యలతో భారం పడినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హాయాంలో జరిగిన అంకెలు, సంఖ్యల సమాచారం చాలా ఆందోళన కరంగా ఉన్నట్లు చెప్పారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని, లెక్కలు చూస్తుంటే చాలా ఆందోళనకరంగా, ఆశ్చర్యంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన జరిగే నాటికి 7,259 కోట్లు రూపాయలు మాత్రమే బకాయిలున్నాయని , కేవలం తొమ్మిదిన్నర సంవత్సరాల్లో విద్యుత్‌రంగం 81,516 కోట్లు రూపాయలు అప్పులు చేశారని పేర్కొన్నారు. యాదాద్రి, భద్రాద్రి పవర్‌ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని అప్పులు తెచ్చారని చెప్పారు. ప్రభుత్వం ద్వారా పంపిణీ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు 28,842 కోట్లు వెరసి మొత్తం 1,10,358 కోట్లు అప్పులున్నట్లు చెప్పారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ ఇచ్చామని చెప్పిన లెక్కలు చూస్తుంటే భవిష్యత్ తరాలను తాకట్టు పెట్టారని చెప్పారు. విద్యుత్ కొనుగోలు కోసం 30,406 కోట్లు రూపాయలు వెచ్చించారని, అలాగే సింగరేణికి కట్టాల్సిన విద్యుత్ బకాయిలు 19,431 కోట్లు, జెన్కోకు 9,748 కోట్లు, మొత్తం విద్యుత్ కొనుగోలు బకాయిలు 59,580 ఉన్నట్లు చెప్పారు. పీకల్లోతు అప్పుల్లో ముంచిన రాష్ట్రాన్ని తిరిగి ట్రాక్‌మీద పెట్టాలంటే లోతుగా అధ్యయనం చేస్తూ ఉన్న సమస్యలను అదిగమిస్తూ ముందుకు పోతూ సమాజానికి మంచి భవిష్యత్తు ఇవ్వడం కోసం, వనరులను ప్రజలు అభివృద్ధికి వినియోగంచడానికి మనందరం కల్సి కట్టుగా ప్రణాళికా బద్దంగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అంతకు ముందు విద్యుత్‌ప్లాంటు యొక్క నిర్వహణతీరును పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సమావేశంలో విద్యుత్ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలి ముర్తుజా రిజ్వి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి క్రిష్టభాస్కర్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, వైరా శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్‌నాయక్, మాజి శాసనసభ్యులు పోదెం వీరయ్య, సిఈఉలు పప్పుల రత్నాకర్, బిచ్చయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు నింపుటలో ఏమైనా సమస్య వస్తే ప్రజాపాలన కార్యక్రమ హెల్ప్ డెస్క్ లు కానీ, ప్రభుత్వ సిబ్బందిని సంప్రదించండి...

- ప్రభుత్వ యంత్రాంగమే మీ మీ గ్రామాలు, వార్డులల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరిస్తారు..
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియంక అల..



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/ డిసెంబర్30 /అక్షరం న్యూస్ :

ప్రజాపాలన కార్యక్రమంలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు అందించే ప్రతి దరఖాస్తుని స్వీకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియంక అల తెలిపారు. శనివారం పాల్వంచ మున్సిపాలిటీలోని పాత పాల్వంచ 2వ వార్డు, టేకులపల్లి మండలంలోని ప్రగళ్లపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల యొక్క దరఖాస్తులను పరిశీలించారు. జిరాక్స్ దరఖాస్తు తెచ్చినట్లు గమనించిన కలెక్టర్ దరఖాస్తులు ఉచితంగా అందచేస్తున్నామని ఆమె తెలిపారు . ఇంకా ఏదైనా సమస్య ఉంటే తెల్ల కాగితంపై వ్రాసి ఇవ్వాలని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తుకు తప్పని సరిగా రసీదు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అలాగే వచ్చిన ప్రతి దరఖాస్తు రిజిస్టర్ లో నమోదులు చేస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తులు నింపుటలో ఏమైనా సమస్య వస్తే ప్రజాపాలన కార్యక్రమ హెల్ప్ డెస్క్ లు కానీ, ప్రభుత్వ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తులు జిరాక్స్ తీయడంతో అధికంగా వసూళ్లు చేస్తే జిరాక్స్ కేంద్రం మూసివేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామన్నారు. 31వ తేదీ ఆదివారం, జనవరి 1న ప్రభుత్వ సెలవు రోజులని అట్టి రోజుల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరగదన్నారు. తిరిగి జనవరి 2వ తేది నుండి 6వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం రెండు షిప్టు ల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగమే మీ మీ గ్రామాలు, వార్డులల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూతకు సంబంధించిన 5 అంశాల పట్ల దరఖాస్తులు స్వీకరిస్తారని, తీసుకున్న ప్రతి దరఖాస్తుకు రశీదు ఇస్తారని చెప్పారు. దరఖాస్తులు పరిశీలించిన కలెక్టర్ దరఖాస్తు లో ఎక్కడైనా ఖాళీలు ఉంటే నింపేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. దరఖాస్తు అసంపూర్తిగా ఉంటే ఆన్లైన్ ప్రక్రియకు ఇబ్బంది వస్తుందని కాబట్టి ప్రభుత్వ యంత్రాంగం ప్రజల నుండి తీసుకునే ప్రతి దరఖాస్తు నిశిత పరిశీలన చేయాలని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని, ప్రజలు ఏమైనా సలహాలు, సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్, ప్రభుత్వ సిబ్బంది దృష్టికి తేవాలని చెప్పారు. దళారుల మాటలు నమ్మొద్దని చెప్పారు. ఏదేని సహాయతకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము 08744-241950 కు కార్యాలయ పని వేళల్లో ఫోన్ చేయాలని చెప్పారు. ప్రభుత్వమే ప్రతి ఇంటికి దరఖాస్తులు ఉచితంగా పంపిణీ చేశామని చెప్పారు. అర్హులలైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ. పథకాలు అందించాలన్న లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి ప్రతికుటుంబం నుండి దరఖాస్తులు తీసుకుంటన్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ సమాచారం ప్రజలకు అవగాహన కొరకు టాం టామ్, మైకులు ద్వారా గ్రామాలు, వార్డుల్లో, ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమం నిర్వాహణకు గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా షెడ్యూల్ ను ఖరారు చేసి అట్టి షెడ్యూల్ ప్రకారం రెండు షిప్టు లల్లో అనగా ఉదయం 8 నుండి 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిట్లోకి తెస్తూ, వారి సమస్యలను పరిష్కరించడం, అర్హులైన వారందరికీ లబ్ది చేకూర్చడం, ప్రజలకు సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారత చేకూర్చాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం ప్రజాపాలన సభల కోసం విస్తృత స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామసబల వద్ద రద్దీ, తోపులాటలు ఆస్కారం లేకుండా మహిళలు, పురుషులు, దివ్యాన్గుల కొరకు ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేసి ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల నుండి అధికార బృందాలు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు వివరాలను ప్రత్యేక క్రమసంఖ్య కేటాయింపు చేస్తూ రిజిస్టర్ లో నమోదు చేస్తూ, దరఖాస్తుదారులకు రశీదులు అందిస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తుల వివరాలను కంప్యూటరీకరణ చేసేందుకు వీలుగా టీమ్ లీడర్లు వాటిని భద్రపరచాలని చెప్పారు. ఉదయం 8 గంటలకే ప్రజాపాలన సభలతో పల్లెలు, వార్డులలో సందడి మొదలయ్యిందని చెప్పారు. ప్రతిచోటా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి దరఖాస్తులు అందిస్తున్నారని చెప్పారు. ముందుగానే ప్రజలకు దరఖాస్తులను అందచేయడం వల్ల నింపుకుని వస్తున్నారని వచ్చిన తదుపరి అన్ని కాలాలు పరిశీలించాలని చెప్పారు. దరఖాస్తులు ఎలా నింపాలనే అంశంపై అంగన్వాడీ సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘాలు, హెల్ప్ డెస్క్ లు ద్వారా దరఖాస్తు దారులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. సభలు ప్రారంభమైన వెంటనే అధికారులు ప్రజాపాలనపై తయారు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములైప్రజల సౌలభ్యం కోసం అవసరమైన సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు తో పాటు, అధికార యంత్రాంగం పూర్తి పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేలా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. దరఖాస్తుల స్వీకరణ, రసీదులు అందజేత, రిజిస్టర్ల నిర్వహణ, వివరాల నమోదు, తాగు నీరు, షామియానాలు వంటి వసతులను పరిశీలించి ప్రజల యొక్క స్పందన అడిగి తెలుసుకున్నారు. చిన్న ఇబ్బందులకు కూడా తావు లేకుండా పకడ్బందీగా సభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. %--%ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్,జడ్పీ సీఈఓ విద్యాలత, తదితరులు పాల్గొన్నారు.

## బంధన్ కల్ పాఠశాలలో మాక్ పోలింగ్..



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-30(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం బంధన్ కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం.విద్యార్థులు మాక్ పోలింగ్(నమూనా ఎలక్షన్)ను విజయవంతంగా నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.హెచ్ఎం పర్యవేక్షణలో మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగించారు. మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు.పోటీలో ఉన్న తొమ్మిది వ తరగతి కి చెందిన నలుగురు విద్యార్థులకు గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులంతా ఓటు వేశారు.ఈ మాక్ పోలింగ్ లో నామినేషన్లు దాఖలు చేయడం, బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులకు ధృవీకరణ పత్రాలు జారీ, తదితర అంశాల పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మాక్ పోలింగ్ సమయంలో విద్యార్థులు భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. పదోవ తరగతి చెందిన విద్యార్థులు ఎన్నికలో పోటీదారులుగా.. ఓటర్లుగా.. ఎన్నికల సిబ్బందిగా.. పోలీసులుగా విధులు నిర్వహించి అలరించారు..ఎన్నికల్లో 76 ఓట్లతో మణి దీప్ అనే విద్యార్థి పావని అనే విద్యార్థిని పై 47 ఓట్ల మెజార్టీ తో విజయం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మాట్లాడుతూ ఓటింగ్ వయసు రాకముందే ఎన్నికల భావనను పరిచయం చేయడానికి మాక్ ఎన్నికలు నిర్వహించామన్నారు. ఈ ఎన్నికల్లో పాల్గొనే వారికి ప్రజాస్వామ్యం, ప్రభుత్వం పాత్ర పై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. యువఓటర్లను భవిష్యత్తులో బ్యాలెట్ వేయడానికి ప్రోత్సహించడంలో ఈ అనుభవం సహాయపడుతుంది అని అన్నారు.ఈ

కార్యక్రమంలో కెవి జి చారి, , వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

**చిగురుమామిడి తహశీల్దార్ నరేందర్**



కరీంనగర్ /చిగురుమామిడి/డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీ పథకాలలో భాగంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని శనివారం కొండాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ నరేందర్ పర్యవేక్షించారు.దరఖాస్తు కౌంటర్లలలో గ్రామ ప్రజల నుంచి ఆర్జీలను మండల అధికారులు స్వీకరించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ నరేందర్ మాట్లాడుతూ ...ప్రభుత్వ పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తాము లబ్ది పొందే హామీల దరఖాస్తులను పూర్తిచేసి ఇచ్చారు.కొత్త రేషన్ కార్డుల మంజూరు,పెన్షన్ల మంజూరు,200 యూనిట్ల ఉచిత విద్యుత్ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల కొరకై దరఖాస్తు ఫారాలు ఆయా కౌంటర్లలోని అధికారులకు ప్రజలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మామిడాల నర్సయ్య, సంబంధిత శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వడియాల సుధాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్ జిల్లా నాయకులు లక్ష్మా రెడ్డి మండల నాయకులు బోయిని వంశీకృష్ణ,గ్రామ నాయకులు మార్క రాజుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా టిప్పర్ ల ద్వారా మట్టి తరలింపు

**వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు**




కరీంనగర్ /చిగురుమామిడి/డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతి సంపద ధ్వంసం చేస్తున్నారు.చిగురుమామిడి మండలంలో పలు గ్రామాల్లో ఉన్న గుట్టలను ఇసుక వంటి ప్రకృతి సంపదను ధ్వంసం చేస్తూ, కొల్లగొడుతున్నారు.శనివారం సుందరగిరి గుట్ట మట్టిని మైనింగ్ అనుమతులు లేకుండా తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట కొత్తపల్లికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లకు టిప్పర్ లారీలతో అక్రమంగా మట్టిని తరలిస్తుండగా గ్రామ ప్రజలు,రైతులు తహశీల్దార్ ఇ నరేందర్ కు సమాచారం అందించగా వెంటనే తహశీల్దార్ పోలీసు వారికి సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుని అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ లారీలను పోలీసు స్టేషన్ కు తరలించారు.సుందరగిరి వెంకటేశ్వర స్వామి గుట్ట పరిసర ప్రాంతాల్లో తమకు పట్టా ఉందనే నెపంముతో మట్టిని కొందరు గత కొంత కాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో మట్టిని అక్రమంగా తరలిస్తున్నా సంబంధిత మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి అక్రమ తరలింపును ఆపాలని కోరుతున్నారు.

## సింగరేణి వ్యాప్తంగా పలు పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించండి

**డైరెక్టర్లను కలిసి కోరిన ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్.**





గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 30/అక్షరం న్యూస్:

సింగరేణి వ్యాప్తంగా పలు పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ ప్రసాద్ సింగరేణి డైరెక్టర్లను కలిసి కోరారు.హైదరాబాద్ లోని సింగరేణి హెడ్ ఆఫీస్ లో డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ ఫా బలరాం నాయక్ ఐఆర్ఎస్, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్ వి కె శ్రీనివాస్ లను కలిసి సింగరేణి వ్యాప్తంగా లో ఉన్న అన్ని పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ముఖ్యంగా రామగుండం రీజియన్ (ఆర్ జి-1,2,3), శ్రీరాంపూర్ ఏరియా లో సురక్షిత మంచి నీటి సౌకర్యం కోసం రాపిడ్ గ్రావిటీ యంత్రాల ఏర్పాటు కోసం గతంలో ఐ ఎన్ టి యు సి పోరాటాల ఫలితంగా 20 కోట్ల రూపాయలు మంజూరు అయినప్పటి వరకు టెండర్ ప్రక్రియ పూర్తి కాలేదని దానిని వెంటనే పూర్తి చేసి కార్మికులకు సురక్షిత మంచి నీటి సౌకర్యం అందించాలని కోరారు .అలాగే సింగరేణి మెడికల్ బోర్డు లో జరిగే అవినీతిని అరికట్టి పారదర్శకంగా మెడికల్ బోర్డు నిర్వహించాలని అలాగే సింగరేణి వ్యాప్తంగా ఉన్న పలు కార్మికుల సమస్యల పై చర్చించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జ్ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## మానకొండూర్ చెరువు కట్టను పరిశీలించిన ఎమ్మెల్యే



కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 30 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండలకేంద్రంలోని చేరువు కట్టను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శవారం సాయంత్రం సంభందిత అధికారులతో కలిసి పరిశీలించారు.గతంలో చెరువు సుందరీకరణ పనుల్లో జరిగిన అవినీతి నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్, అధికారులపై చట్టాపరంగా చర్యలు తీసుకోకుండా వదిలిపెట్టరాని, చెరువు కట్టపై దారి నిర్మించడంలో జరుగుతున్న ఆలస్యంపై సంభందిత అధికారులను ప్రశ్నించారు.సుందరీకరణ పనులు ఇంకెప్పుడు పూర్తి చేస్తారని అన్నారు.కట్టపై పెరిగిన చెట్లను పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు.గతంలో అవినీతికి పాల్పడి నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మున్సిపల్ కమిషనర్, డి.ఈ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర పాఠశాల లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-30(అక్షరం న్యూస్)

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని రాఘవేంద్ర పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ నరేష్ ఆధ్వర్యంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి హాజరయ్యారు. విద్యార్థుల తో కలసి కేక్ కట్ చేశారు.అనంతరం అధ్యాపకులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు కు న్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 2024 సంవత్సరం లో విద్యార్థులంతా ఉపాధ్యాయుల తల్లిదండ్రులు మాటలు విని మంచిగా చదువుకోవాలని ఎస్సై శేఖర్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండే నరేష్ ఉపాధ్యాయులు మంజుల పద్మ , భాను, మల్లారపు సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నేడు అయిజలో ఆత్మీయ సమ్మేళన



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్30/అక్షరం న్యూస్:-మండల పరిధిలో అయిజలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేడు సంకాపురం రాముడు ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది. మరియు కార్యకర్తలు,ముఖ్య నాయకులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని తెలుపుటకు సంతోషిస్తున్నాము. ఈ కార్యక్రమానికి ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అయిజ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు,యంపిటిసి లు, వార్డుమెంబర్లు,సింగిల్ విండో డైరెక్టర్ లు ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తల పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమని విజయవంతం చేయాలని కోరారు.

## మండల ప్రజలకు అడ్వాన్సుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు

**యువత అద్దులు దాటితే కేసులు నమోదు చేస్తాం ఎస్ఐ శ్రీధర్**

ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 29

(అక్షరం న్యూస్) నూతన సంవత్సరం అడ్వాన్సా శు భాకాంక్షలు తెలియజేస్తూ నూతన సంవత్సరం సందర్భంగా హద్దులు దాటితే కఠిన చర్యలు ఉంటాయని పొత్కపల్లి ఎస్సై ఎన్ శ్రీధర్ అన్నారు శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ

ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని రామగుండం కమిషనర్ ఆదేశాల ప్రకారం డిసెంబర్ 31 సాయంత్రం నుండి మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని

డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా , మండల లంలోని అన్నీ,గ్రామాల్లో పెట్రోలింగ్ ,డ్రంక్ డ్రైవ్ లు ముమ్మరంగా నిర్వహిచండం జరుగుతుంది, కావున ఈ వేడుకలను ప్రతి ఒక్కరు నూతన సంవత్సర వేడుకలను తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి వద్దే ఆనందంగా గడుపుకోవాలని ఎస్ఐ ఎన్ శ్రీధర్ అన్నారు అదేవిధంగాడిసెంబర్ 31నాడు రాత్రి తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించి భద్రత, ప్రమాద నష్టనివారణ దృష్ట్యా పోలీసు వారు చేయు సూచనలుమహిళలు, పిల్లలు త్వరగా ఇళ్లలకు చేరుకోవాలి, రాత్రి పూట



బయట తిరిగి అవస్థలు పడకండి, ఎవరన్న అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100 కి కాల్ చేసి చెప్పండి .

మద్యం సేవించి వాహనాలు నడిప రాదు అలా నడిపే వ్యక్తుల గురించి మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది.అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున అధిక వేగంతో వాహనాలు నడుపరాదు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుప రాదు. అనిమైనర్ యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగవచ్చు కావున తల్లిదండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వరాదు ఒకవేళ ఇచ్చినట్టయితే పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది. అన్నఅధిక శబ్దాలను చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదు అది మీ ప్రాణాలకే ప్రమాదం.

గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం మరియు వాహనాలతో ర్యాలిగా వెళ్లడం చేయకూడదని రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసులు పేల్చడం వంటివి చేయరాదు. అదేవిధంగా

డీజే లు నిషేధించడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వాడినట్లు అయితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇండ్లల్లో వేడుకలు నిర్వహించుకునే వారు పక్కవారికి ఇబ్బంది కలిగించ కూడదు . రాత్రి సమయాల్లో త్రిబుల్ రైడింగ్ ,సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడుపుతూ శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు.ఒంటిగంట తరువాత, అనవసరంగా బయట వాహనాల మీద తిరిగితే, వాహనాలు సీజ్ చేయడం జరుగుతుంది . బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఈ నేపథ్యంలో

పోలీస్ శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రజలు,సంపూర్ణమైన సహాయ సహకారాలు అందించాలని ఎస్సై ఎన్ శ్రీధర్ తెలియజేశారు

## సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ల దౌర్జన్యం...





- **ఓటెండర్ విషయంలో వాపస్ తీసుకోవాలంటూ తోటి కాంట్రాక్టర్ ఇంటి పై దాడి...**
- **గోదావరిఖని మార్కండేయ కాలనీలో ఘటన.**
- **వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో బాధితుల ఫిర్యాదు..**
- **సింగరేణి ఆర్ జి -1 లో కలకలం.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 30/అక్షరం న్యూస్:

ఒక టెండర్ విషయంలో రింగుగా ఏర్పడిన కాంట్రాక్టర్లు బరితెగించారు.తమతో కలవకుండా ఆన్లైన్ లో టెండర్ వేసిన తోటి నలుగురు సివిల్ కాంట్రాక్టర్లపై దౌర్జన్యంకు పాల్పడిన సంఘటన గోదావరిఖని మార్కండేయ కాలనీలో శనివారం చోటు చేసుకుంది. ఘటన సింగరేణి రామగుండం-1 డివిజన్ లో కలకలం సృష్టించింది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... సింగరేణి రామగుండం 1 ఏరియా పరిధిలో సింగరేణి ప్రైమరీ పాఠశాల మరమ్మతు పనుల కు సంబంధించి యాజమాన్యం సివిల్ కాంట్రాక్టర్ల వద్ద నుంచి ఆన్ లైన్ ద్వారా టెండర్లు పిలిచింది. అయితే ఈ పనులను దక్కించుకునేందుకు సింగరేణి సివిల్ కాంట్రాక్టర్లు ఒక రింగుగా ఏర్పడ్డారు. అయితే వీరిలో నలుగురు కాంట్రాక్టర్లు వీరగంటి నరేందర్, సిహెచ్ విజయ్ కుమార్, మారం సమ్మయ్య, నరేష్ లు ఆన్లైన్లో టెండర్లు దాఖలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న మిగతా సివిల్ కాంట్రాక్టర్లు ఒకట్టై అ టెండర్ ను వాపస్ తీసుకోవాలంటూ కొద్దిరోజులుగా బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నాడు 40 మంది సివిల్ కాంట్రాక్టర్లు కలిసి టెండర్ విషయంలో మాట్లాడుదామని ఆ నలుగురు కాంట్రాక్టర్లను ఫోన్లో సంప్రదించారు. తాము స్థానికంగా లేమని నరేందర్ అనే కాంట్రాక్టర్ చెప్పినప్పటికీ వినకుండా మార్కండేయ కాలనీలోని అతని ఇంటి మీదకు వెళ్లి దాడికి పాల్పడ్డారు.అంతు చూస్తామంటూ హెచ్చరించారు. దీంతో భయకంపితులైన సదరు కాంట్రాక్టర్ కుటుంబ సభ్యులు హుటాహుటిన గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఎస్సై సుగుణాకర్ రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సింగరేణి సివిల్ టెండర్ల విషయంలో కాంట్రాక్టర్లు భౌతిక దాడులకు పాల్పడేందుకు తెగించిన సంఘటన అటు సింగరేణిలో కలకలం సృష్టిస్తుంది.ఈ సంఘటనపై సింగరేణి ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సమాచారం.టెండర్ విషయంలో తోటి కాంట్రాక్టర్ ఇంటిపై దాడికి పాల్పడేందుకు ఒడిగట్టిన సివిల్ కాంట్రాక్టర్లపై యాజమాన్యం చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది.





## నవ జ్యోతి పాఠశాల లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/డిసెంబర్-30(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం కేంద్రంలోని నవ జ్యోతి ఆంగ్ల మద్యమ పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు కలిసి కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ కేజే ప్రకాష్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, అన్ని వర్గాల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు గడిచిన 2023వ ఏడాదికి వీడుకోలు పలుకుతూ 2024 ఏడాదిని సంపూర్ణంగా స్వాగతం పలికారు ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జెండా ఆవిష్కరించిన బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అయిజ అశ్వ మారెప్ప



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్30/అక్షరం న్యూస్:-మండల పరిధిలోశనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి 22వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జెండా ఆవిష్కరించిన అయిజ అశ్వ మారెప్ప.అనంతరం ఈ సందర్భంగా అయిజ అశ్వ మారెప్ప మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా వచ్చే సంక్షేమ పథకాలు అందే విధంగా మనజాతి కొరకై మనమందరం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కళ్యాణం సోమన్న , వర్కింగ్ అధ్యక్షులు బైల్పటీ బసన,ప్రధాన కార్యదర్శి కళ్యాణం సవారి,బిజెహెచ్ పిఎస్ వైఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిటిమిటి శ్రీరాములు,ఉపాధ్యక్షులు గంజాయి బీసన్న, విభూతి కొండన్న,టౌన్ అధ్యక్షులు.విభూతి నాగేష్ గద్వాల్ మండల అధ్యక్షులు. గంజాయి జోసెఫ్ కళ్యాణం జమ్మన్న,రిపోర్టర్ సిరిగిరి కృష్ణ, కొండపల్లి కృష్ణ, ఎడవల్లి రాముడు,సిటీమీటి గోపాల,కే సోమేసు,ఎలమర్తి రామలింగ,కళ్యాణం సుంకన్న, కళ్యాణం రాధాకృష్ణ, సిరవాటి ఈశ్వరయ్య, కళ్యాణం గోపాలు, కళ్యాణం సుంకన్న, యువకులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోండి

- ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు
- జిల్లా ఎస్పీ రితిరాజ్



గద్వాల జిల్లా/అయిజ మండలం/డిసెంబర్30/అక్షరం న్యూస్:-మండల పరిధిలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సరం 2024 వేడుకలు నిర్వహించుకోవాలని ఎస్పీ రితిరాజ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల పేరిట ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. రాత్రి వేళల్లో బాణసంచా కాల్చి ప్రమాదాల బారిన పడవద్దని చెప్పారు. అర్ధరాత్రి దాటిన తర్వాత అలజడి సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రోడ్లపై వేడుకలు చేసుకోవద్దని సూచించారు.

## 2020 జాతీయ నూతన విద్యా విధానం పాలసీని రద్దు చేయాలి

- విద్య కాషాయకరణ, కార్పొరేటీకరణను, అడ్డుకోవాలి...
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా...




భద్రాద్రి కొత్తగూడెంజిల్లా /కొత్తగూడెం/డిసెంబర్ 30/అక్షరం న్యూస్ :

స్థానిక బస్టాండ్ సెంటర్లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 2020 జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఈ యొక్క పాలసీని తిరస్కరించాలని స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించి నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె ఫహీమ్ దాదా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నూతన విద్యా విధానం పేరుతో 2020 న్యూ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకువచ్చి విద్యను కాషాయకరణగా మార్చే ప్రయత్నం చేస్తున్న బిజెపి ప్రభుత్వం విద్యా హక్కులకు భంగం కలిగిస్తుందని దేశంలో 80% విద్య కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉందని 20 శాతం విద్య మాత్రమే పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ విద్యలో భాగమై ఉందని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ వల్ల నాలుగో తరగతి నుండి సిలబస్ మార్పులు చేసి ఆర్ఎస్ఎస్ భావజాలంతో పాఠ్యాంశాలు నింపే ప్రయత్నం చేస్తుందని విద్యను కాషాయకరణంగా మార్చే ప్రయత్నం చేస్తుందని న్యూ ఎడ్యుకేషన్ పాలసీ వల్ల పేద అట్టడుగు విద్యార్థులు విద్యా హక్కులు కోల్పోవడం జరుగుతుందని, అందుకే ఏఐఎస్ఎఫ్ దేశవ్యాప్తంగా తీసుకున్న నిర్ణయం లో భాగంగా విద్యార్థులకు కావాల్సింది శాస్త్రీయ విద్యా విధానం మే గానీ మీ కాషాయకరణ విద్య అవసరం లేదని అందుకే జనవరి 12 ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘాలతో ఢిల్లీ లో పార్లమెంట్ మార్చును కూడా నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ గౌడ్, కొత్తగూడెం డివిజన్ నాయకులు రణధీర్,హేమంత్ ,విజయ్ కాంత్,శివ, ప్రణీత్, హేమలత ,సంధ్య, పూజ, తదితరులు పాల్గొన్నారు.

## నాగబాబు..వర్మల మధ్య పోస్టుల యుద్ధం

**పరస్పర విమర్శలతో వేడెక్కుతున్న రాజకీయం**

**హైదరాబాద్, డిసెంబర్30**అక్షరం న్యూస్ :

మెగా బ్రదర్ నాగబాబు, రామ్ గోపాల్ వర్మల మధ్య మరోసారి మాటల యుద్ధం ముదురుతోంది. రీసెంట్‌గా వర్మ ఓ ఛానల్‌లో తనని టా÷-గ్గ్ం÷ట్ చేస్తూ ప్రసారాలు చేశారని.. అందుకు సంబంధించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై నాగబాబు సోషల్ మీడియా వేదికగా వ్యంగ్యంగా స్పందించారు. నాగబాబు చేసిన పోస్ట్‌కు వర్మ కూడా అదే విధంగా ఎక్స్ వేదికగా రియాక్ట్ అయ్యారు. వర్మ రిప్లైకి మరోసారి నాగబాబు థ్రెడ్స్ వేదికగా స్పందిస్తూ 'కీర్తిని కోల్పోయిన కీర్తిశేషులు వర్మ గారికి నా ప్రగాఢ సానుభూతి' అంటూ షాకింగ్‌గా స్పందించారు. వర్మ గారు మీరు నా పోస్ట్‌కి స్పందించినందుకు చాల సంతోషంగా ఉంది కొంచెం షాక్‌కి కూడ గురయ్యాను. ఎందుకంటే మీరు చనిపోయి దాదాపు ఇరవై ఏళ్లు దాటింది ఇంకా బతికున్నాను అనుకుని తిరుగుతున్నారు. మీ ఆత్మ మాత్రమే తిరుగుతోంది అది గ్రహించాలి మీరు, ఏదోక రూపంలో నా పోస్ట్‌కి బదులు ఇచ్చినందుకు సంతోషం, ఎప్పటికి మీ ఆత్మకి శాంతి కలగాలని కోరుకుంటున్నాను. కీర్తిని కోల్పోయిన కీర్తిశేషులు వర్మ గారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను... అని మెగాబ్రదర్ నాగబాబు థ్రెడ్స్‌లో పోస్ట్ చేశారు. అంతకు ముందు.. ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసిన వర్మను ఉద్దేశించి.. ఆర్జీవీ గారిపై అటువంటి వ్యాఖ్యలు చేయడం తప్పు.. నేను కూడా వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆర్జీవీగారూ మీరేం భయపడకండి.. మీ జీవితానికి ఏ డోఖా లేదు. మీ ప్రాణానికి ఏ అపాయం వాటిల్లదని నేను హామీ ఇస్తున్నాను. ఎందుకంటే.. ఆంధ్రప్రదేశ్‌లో.. ఆ మాటకొస్తే ఇండియాలో ఏ పనికిమాలిన వెధవ మీకెటువంటి హాని తలపెట్టడు. ఎందుకంటే హీరో, విలన్ కొట్టుకుంటుంటే మధ్యలో కమెడియన్ గాడ్ని ఎవడు చంపడు కదా.. మీరేం వర్రీ అవకండి. నిశ్చింతగా, నిర్భయంగా ఓ ఓడ్కా పెగ్గేసి పడుకోండి. మీ శ్రేయోభిలాషి' అంటూ నాగబాబు పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు వర్మ స్పందిస్తూ.. 'సార్ నా కన్నా పెద్ద కమెడియన్ ఎవడంటే.. నా సినిమాలో మీరు.. మీ తమ్ముడి దగ్గర డబ్బులడుక్కుని టీ తాగి పడుకోండి అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్‌లను చూసిన వారంతా.. మళ్లీ నాగబాబు, వర్మల మధ్య యుద్ధం మొదలైందిరో.. అంటూ కామెంట్స్ చేస్తుండటం గమనార్హం.

## ఇసుక ర్యాంపులలో బినామీల దోపిడీని అరికట్టాలి

- ఏ.ఎస్.పి.ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



ములుగు/నూగూర్ వెంకటాపురం/డిసెంబర్ 30/అక్షరం న్యూస్-:

ఆదివాసీల ఇసుక సొసైటీలకు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ నిధులను మంజూరు చేసి ర్యాంపుల్లో బినామీ వ్యవస్థను నిర్మూలించి ఇసుక దోపిడీని అరికట్టాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పార్శిక సతీష్ అన్నారు.శనివారం మండల పరిధిలోని భోదా పురం గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వ హించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.అమాయక ఆదివాసీలను ప్రలోభాలకు గురిచేసి ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక రాంపులను చేజిక్కించుకున్న రేజింగ్ కాంట్రాక్టర్లు మాఫియాలుగా అవతారమెత్తి ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక దోపిడీ చేస్తున్నారని అన్నారు.రాత్రి సమయాల్లో మరయంత్రాలతో గోదావరి నది నుండి ఇసుకను డంపింగ్ చేస్తున్నారని అన్నారు.లారీకి రెండు బకెట్ల చొప్పున అదనపు ఇసుకను వేసి బకెట్ కు 2000 చొప్పున డబ్బులు వసూలు చేస్తూ దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంతంలో రాజకీయ నాయకులు దళారుల అవతారం ఎత్తి బినామీలుగా మారి ఇసుక దోపిడీకి పాల్పడుతూ ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక ర్యాంపుల్లో బినామీ వ్యవస్థను నిర్మూలించి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ర్యాంపులను కొనసాగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, ప్రధాన కార్యదర్శి కంతి నేత్రానంద్ కుమార్, రాజేష్,రఘు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన మురుగు కాలువ

**నాసిరకం పనుల నిర్మాణం వలనే అని గ్రామ యువత ఆరోపణలు**



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-30(అక్షరం న్యూస్)

ఏళ్ల తరబడి ఉండవలసిన మురుగునీటి కాలువలు రెండు మూడు నెలలకి పగుళ్లు పడుతున్నాయి. నాణ్యతను శంకిస్తున్నాయి ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో నిర్మించి నాలుగు నెలలు కాక ముందే మురుగు నీటి కాలువ ఒక వైపు ఒరగడం, కూలిపోవడం చూస్తే గుత్తేం దార్లు పనులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు నాసిరకం తో నిర్మించి కూలిపోయిన. వాటిని రాజన్న సిరిసిల్ల జిల్లా బి ఎం ఎస్ అధ్యక్షుడు తోట ధర్మేందర్ సందర్శించారు సందర్భంగా వారు మాట్లాడుతూ.లక్షల వ్యయంతో చేపట్టిన మురికినీటి కాలువల నిర్మాణాలు నాసిరకంగానూ, లోపభూయిష్టంగానూ జరుగుతున్నాయి. నీటి ఎత్తుపల్లాలతో సంబంధం లేకుండా, కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారం కాలువలను కట్టేస్తుండడంతో మురికినీరు పారుదలకు తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో స్థానిక డబల్ బెడ్ రూమ్ లోకి వెళ్లే రహదారి సమీపంలో గత మూడు నెలల క్రితం మురుగునీటి కాలువ నిర్మాణ చేపట్టారు నిర్మించిన మురుగు కాలువలు సంవత్సరాల పాటు నాణ్యత కలిగి ఉండవలసిన 25 మీటర్ల పొడవు కట్టిన మొరిగిరెడ్డి గూడ కూలిపోవడంపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి ఇసుక కంకర సిమెంటు తగిన మోతాదులో కలపకుండా కంకర పొడి కలుపుతున్నట్టు గ్రామస్తులు ఆరోపించారు క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ మాత్రం నామమాత్రంగా మారిందని లక్షలు ఖర్చుచేసి మురుగు కాలువలు నిర్మిస్తుండగా తనిఖీల ఊసే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## బింబిసారతో పోల్చుకుంటే...డెవిల్ కలెక్షన్లు అంతంతమాత్రమే?

**హైదరాబాద్, డిసెంబర్30**అక్షరం న్యూస్ :

టాలీవుడ్ నటుడు నందమూరి కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం డెవిల్ .. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహించగా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ సినిమా రివ్యూ చూసుకుంటే.. డెవిల్ ఒక స్పై థ్రిల్లర్ అని చెబుతున్నారు అభిమానులు. ముఖ్యంగా డెవిల్ పాత్రని తనదైన శైలిలో కళ్యాణ్ రామ్ చేశాడని.. బ్రిటిష్ నాటి సీక్రెట్ ఏజెంట్‌గా మెప్పించాడని చెబుతున్నారు. అయితే పాజిటివ్ టాక్‌తో మొదలైన ఈ సినిమా తొలి రోజు మంచి కలెక్షన్స్ సాధించింది. ఈ సినిమా ఫస్ట్ డే కలెక్షన్లు చూసుకుంటే.. తొలిరోజు వరల్డ్ వైడ్‌గా రూ.4.92 కోట్ల వసూళ్లను రాబట్టింది. కల్యాణ్‌రామ్ గత సినిమా బింబిసార తొలిరోజు రూ.9 కోట్ల వరకు వసూళ్లను సొంతం చేసుకోగా.. ఆ సినిమా దరిదాపుల్లోకి కూడా డెవిల్ నిలవకపోవడం విశేషం. ఇక సలార్ లాంటి మాస్ మసాలా మూవీకి జనాలు ఎక్కువగా వెళుతుండడంతో ఆ సినిమా కలెక్షన్లు డెవిల్ సినిమా డే 1 కలెక్షన్స్ పై ఇంపాక్ట్ చూపించాయి. రానున్న రెండు రోజులు వీకెండ్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉందని చిత్రబృందం అలోచిస్తుంది. సినిమా కథలోకి వెళితే.. 1945 లో బ్రిటిష్ సైన్యం నేతాజీని పట్టుకోవడానికి పన్నాగాలు పన్నుతుంటుంది. నేతాజీ ఇండియా వస్తున్నారని సీక్రెట్ ఏజెంట్స్ ద్వారా బ్రిటిష్ జనరల్ కు సమాచారం అందుతుంది. అదలావుండగా.. రాసపాడు జమీందారు కూతురు

విజయని ఎవరో హత్య చేస్తారు. ఈ కేసుని విచారించడానికి బ్రిటిష్ సీక్రెట్ ఏజంట్ డెవిల్ (కళ్యాణ్ రామ్)ని రంగంలో దిగుతాడు. తర్వాత ఏమైయింది ? అసలు నేతాజీని పట్టుకోవానికి, విజయ హత్యకు లింక్ ఏమిటనేది చిత్రకథ.




## సంక్రాంతికి రెడీ అవుతున్న గుంటూరు కారం

**కుర్చీ మడతపెట్టి..పాట సూపర్**

**హైదరాబాద్, డిసెంబర్30**అక్షరం న్యూస్ :

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ గుంటూరు కారం. ఎస్-ఎస్ఎంబీ 28గా వస్తోన్న ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథనాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రం రానున్న జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి 'కుర్చీ మడతపెట్టి' అనే పాట ప్రోమోను మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ ప్రోమో చూస్తే.. మహేశ్‌బాబు, శ్రీలీల ఊరమాస్ స్టెప్పులతో థియేటర్లలో మోత మోగించడం ఖాయమని తెలిసిపోతుంది. టైటిల్‌కు తగ్గట్టుగానే ఘాటెక్కిస్తూ.. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోనుందనడంలో ఎలాంటి సందేహం లేదని అభిమానులు అనుకుంటున్నారు. అయితే ఈ పాట ఇంత రేంజ్‌లో సక్సెస్ అవ్వడానికి కారణం కుర్చీ తాత. కుర్చీ తాత సరదాకి 'కుర్చీ మడతపెట్టి' అనే డైలాగ్ చెప్పిన విషయం తెలిసిందే. దీంతో ఈ డైలాగ్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యింది. ఇక ఈ డైలాగ్‌ను హుకప్ లైన్ గా తీసుకుని రామజోగయ్య శాస్త్రి గుంటూరు కారంలో ఏకంగా ఒక పాటనే రాశాడు. అయితే తన డైలాగ్‌ను గుంటూరు కారం సాంగ్‌లో పెట్టడంపై తాజాగా కుర్చీ తాత స్పందించాడు. గుంటూరు కారంలో నా డైలాగ్‌తో రాసిన పాటను మహేశ్‌బాబు పాడి డ్యాన్స్ చేయడం చాలా సంతోషంగా ఉంది. అంత గొప్ప నటుడు నా డైలాగ్ లు పాట రూపంలో చేసి డాన్స్ చేయడం సంతోషంగా అనిపించింది. నేను అభిమానులకు ఒక్కటే చెప్పాలనుకుంటున్న జనవరి 12 నాడు గుంటూరు కారం రిలీజ్ అవుతుంది. ఇంకా సినిమా విడుదలకు రెండు వారాలు టైం ఉంది. ఒకవేళ నాకు అవకాశం ఇస్తే మహేష్ బాబుతో ఆ పాటలో ఒక్క చరణానికి అన్న డ్యాన్స్ చేస్తా అంటూ కుర్చీ తాత చెప్పుకోచ్చాడు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609